# ముడా కుంభకోణం కేసు



4వ పేజీలో...

ముఖ్యమంత్రి సిద్దరమాయ్య ఆస్తులకు ఇడి అటాచ్



-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ

2వ పేజీలో...

-ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి18 : ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు.

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

# పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి



-పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

-స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పవన్ కళ్యాణ్

గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి18 : స్వచ్ఛత అన్నది జీవితంలో భాగం కావాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 'స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు. నంబూరులో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

2వ పేజీలో...

# భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే



3వ పేజీలో...

పాట్నా సంవిధాన్ సురక్ష సమ్మేళన్ లో రాహుల్

# లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే



-బనకచర్ల ద్వారా గోదావరి నీటిని తరలిస్తా

-ఎపికి పోలవరం ప్రాజెక్ట్ జీవనాడి

-ఎన్టీఆర్ రాజకీయంగా చరిత్ర సృష్టించారు

-మైదుకూరు పర్యటనలో సిఎం చంద్రబాబు

# నదుల అనుసంధానంతోనే కరువు దూరం



# స్థానిక సంస్థలు కాదు.. స్థానిక ప్రభుత్వాలు..



2వ పేజీలో...

-పంచాయతీ ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

-ప్రత్యక్షంగా ప్రజలే మున్సిపల్ చైర్మన్లను, నగర మేయర్లను ఎన్నుకోవాలి

-తెలంగాణాలో చట్టాన్ని సవరించాలి

-లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి..



# సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ

తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ

# ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

-సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగాహైదరాబాద్

-అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి18 : ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు.

2వ పేజీలో...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి18 : సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల మైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి.ఈ భాగస్వామ్యం తెలుగు రాష్టానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది.

-సింగపూర్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో చర్చలు

# సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు

2వ పేజీలో...

# రెండు ప్రైవేటు బస్సులు ఢీ

2వ పేజీలో...




# ఇద్దరు దుర్మరణం





కడప, యదార్ధవాది ప్రతినిధి, జనవరి18 : నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడి అని చెప్పారు. గోదావరి నీటిని రాయలసీమకు తరలిస్తామని అన్నారు. కడప జిల్లా మైదుకూరులో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. 'స్వేచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. రెండు సంవత్సరాల్లో పోలవరం పూర్తి చేస్తామని చెప్పారు. రాయలసీమ రైతులు మీసం తిప్పేలా చేస్తామని అన్నారు. బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవితాశయమని ఉద్ఘాటించారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకు గోదావరి నీరు తీసుకువస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. ÷నాను కూడా రాయలసీమ బిడ్డనే అని గుర్తుచేశారు. నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని తెలిపారు.కడప స్టీల్‌ఎ÷-లాంట్ కూడా పూర్తి చేస్తామన్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ పూర్తిచేసి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఈ నెల చివర్లోనే వాట్సాప్ గవరెన్స్ తీసుకొస్తామని అన్నారు. గండికోటను టూరిజం హబ్‌గా చేస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాలనలో ఏం జరిగిందో అందరూ చూశారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన నాయకుడు అని పేర్కొన్నారు. వైఎస్ఆర్ జిల్లా మైదుకూరులో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో చంద్రబాబు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగించారు. 'ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు.. తెలుగువారి ఆత్మగౌరవం. పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం. ప్రభుత్వం అంటే పాలకులు కాదు.. సేవకులని చెప్పిన ఏకైక నాయకుడు. పేదవాళ్లకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్' అని చంద్రబాబు కొనియాడారు. 'ఈ నెలాఖరులో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొస్తాం. ఏ పని కావాలన్నా ఒక మెసేజ్ పెడితే చాలు. మీ సమస్యల పరిష్కారానికి ఆఫీసులకు వెళ్లే పని లేదు. మీ ముందుకే వచ్చి సమస్యలు పరిష్కరించే ఏర్పాట్లు చేస్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు.

శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎన్.చువా తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చల్లో రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను వివరించారు. ÷-రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ÷మీకండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతారని తెలిపారు.

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

మొదటిపేజీ తరువాయి...

పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్ధిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్ట్యా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్ధిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్ర్య నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు



ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

మొదటిపేజీ తరువాయి...



పారిశుధ్య వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కంపోస్ట్ యంత్రాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... పరిశ్రుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకూడదని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు అని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారని అన్నారు. వెంటనే అద్భుతాలు ఆశించలేమని.. కానీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పవన్ కల్యాణ్ తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పారిశుధ్య కార్మికులను సన్మానించారు. చెత్త నుంచి



సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదు.. అందరూ బాధ్యత తీసుకోవాలి. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్ష. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు. వెంటనే అద్భుతాలు ఆశించలేం కానీ.. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు' అని పవన్ అన్నారు.



# స్థానిక సంస్థలు కాదు..స్థానిక ప్రభుత్వాలు..

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్ధవాది ప్రతినిధి, జనవరి18 : రాజ్యాంగ స్ఫూర్తిగా స్థానిక సంస్థలుగా కాకుండా స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించి 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా సంక్రమించిన అధికారాలను, విధులను, నిధులను, సిబ్బందిని వెంటనే బదిలీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, క్యాబినెట్ మంత్రులకు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఈ-మెయిల్ ద్వారా పంపిన వినతి పత్రంలో లోక్ సత్తా పార్టీ లోక్ సత్తా పార్టీ, తుమ్మనపల్లి శ్రీనివాసు కోరారు. శనివారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో బహిరంగ లేఖను విడుదల చేసిన సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల చివరి నాటికి సర్పంచులు, వార్డు సభ్యుల పదవీ కాలం పూర్తయి సంవత్సరం కావొస్తుందని అయినా ప్రభుత్వంలో చలనం లేదని ఇంచార్జుల పాలనకు స్వస్తి పలికి స్థానిక ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక వ్యవస్థలను నిర్వీర్యం చేసి ఏం. ఎల్.ఏ



రాజ్యం నడిచిందని ఇకనైనా 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా సంక్రమించిన అధికారాలను, విధులను, నిధులను మరియు సబ్బందినిని పూర్తి స్థాయిలో వెంటనే బదిలీ చేయాలని తుమ్మనపల్లి తెలిపారు. గ్రామ సర్పంచు లాగానే మున్సిపాలిటీలకు చైర్మన్ లను నగర పాలక కార్పొరేషన్లకు మేయర్లను ప్రజలే ప్రత్యక్షంగా ఎన్నుకొనేలా చట్టాన్ని పునరుద్దరించాలని, పెండింగ్ బిల్లులను పరిష్కరించి చెల్లించాలని, రాష్ట్ర బడ్జెట్లోనే స్థానిక ప్రభుత్వాలకు 50 శాతం నిధులు ఈ బడ్జెట్ లోనే కేటాయించాలని, రాష్ట్ర ఆర్థిక సంఘంను ఏర్పాటు చేయాలని, కేంద్ర ఆర్థిక సంఘం నేరుగా 1/3 వంతు నిధులు స్థానిక ప్రభుత్వాలకు కేటాయించాలని ముఖ్యమంత్రికి పంపిన లేఖలో పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపేట రవిందర్, శ్రీమతి గాజానని, కార్యదర్శులు మల్లాది కిషోర్,శ్రీనివాస వర్మ, పార్థసారథి, యూత్ ఫర్ బెట్టర్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు శివ రామ కృష్ణ, యువసత్తా రాష్ట్ర కన్వీనర్ వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ



మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్ధవాది ప్రతినిధి, జనవరి18 : ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు .తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్టాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ప్రైవేటు బస్సులు ఢీ

సూర్యాపేట, యదార్ధవాది ప్రతినిధి, జనవరి 18: శనివారం తెల్లవారుజామున హైదరాబాద్- విజవాడ జాతీయ రహదారిపై సూర్యాపేటలోని ఎస్వీ కాలేజీ సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సూర్యాపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రెండు బస్సులు గుంటూరు నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా ప్రమాదం జరిగిందని వెల్లడించారు. వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన బస్సు అదుపుతప్పి ముందున్న మరో బస్సును ఢీకొట్టింది. దీంతో అందులో ఉన్న క్లీనర్ ఎగిరి బయటపడ్డాడని, అతనిపై నుంచి బస్సు వెళ్లడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందాడని తెలిపారు. మరో వ్యక్తి గుండెపోటుతో మరణించాడని చెప్పారు. కాగా, అతివేగం, దట్టంగా అలముకున్న పొగమంచుతో ముందు వాహనాలు కనిపించకపోవడంతోనే ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

శక్తియుక్తులు విపక్షాల్లో కనిపించడం లేదు. కేవలం రచ్చ చేయడం, వాకౌట్ చేయడం, పార్లమెంట్ ముందు ధర్నా చేయడమే తమ పోరాటంగా మలచు కుంటున్నారు. అందరి లక్ష్యం అధికారమే తప్ప..దేశం, ప్రజలు అన్న ఎజెండా కనిపించడం లేదు. బహుశా ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి భారతదేశంలో మునుపెన్నడూ లేదు. ప్రజలను పట్టించుకోని పాలకులు, ప్రతిపక్షాలను చూస్తున్నాం. ప్రతిపక్షమంటే విమర్శలు చేయడం, పాలకపక్షం అంటే అధికారాన్ని తనివితీరా అనుభవించడం అన్నది రూఢి చేసుకున్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌తో విపక్షాలను ఐక్యం చేసినా అది బలంగా ముందుకు సాగలేక పోతోంది. గత పదేళ్లుగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న తీరు చూస్తుంటే ఇది అర్థం చేసుకోవచ్చు. ప్రధాన సమస్యవేవీ చర్చించవడం లేదు. ద్రవ్యోల్బణం, రూపాయి పతనం, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటివి ఎన్నో సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. నిజానికి పాలకపక్షం గట్టిగా ఉంటే అధికారపక్షం భయంగా ఉంటుంది. నిర్ణయాలు తీసుకునే ముందు జాగ్రత్త వహిస్తుంది. అయితే మోడీ అధికారం చేపట్టాక ఆయనకు అన్నీ కలసి వస్తున్నాయి. గట్టిగా విపక్షం లేకుండా పోయింది. విపక్షం ఉన్నా నిలదీయలేదన్న భరోసా దక్కింది. అసలు పార్లమెంట్‌కు వచ్చి గట్టిగా నిలబడి సమాధానం చెప్పే అవకాశం కూడా మోడీ కల్పించుకోవడం లేదు. పార్లమెంట్ సమావేశాల సమయంలో మోడీ ఎప్పుడూ కనిపించడం లేదు. ఇక ఏదైనా సమస్య లేవనెత్తితే ఎదురుదాడి రాజకీయాలతో సరిపుచ్చు తున్నారు. ఇలా దేశం అంటే పాలకులు,ప్రతిపక్షం అన్న విధంగా మారింది. ప్రజలు, వారి సమస్యలు, దేశం గాలికి ఎగిరిపోయింది. ఈ క్రమంలో విపక్షాల మధ్య ఐక్యత కూడా ఐసుగడ్డలా కరిగిపోతోంది. ఢిల్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల వరకే కూటమి అని ప్రధాన పార్టీల నేతలు ఇప్పటికే వ్యాఖ్యానించారు. కాబట్టి ఇకముందు కూటమి అన్నది ఉండదు. మొత్తంగా ఇండియా కూటమి మూడునాళ్ల ముచ్చటే అని తేలిపోయింది. విభిన్న సిద్ధాంతాలు, అభిప్రాయాలు గల దాదాపు 24 పార్టీలు ఏకంకావడమే గొప్ప. జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ సూచనతో కేంద్రంలో బిజెపిని 2024 పార్లమెంటు ఎన్నికలలో ఓడించడమే లక్ష్యంగా కూటమి ఏర్పడింది. అనూహ్యంగా నితీశ్ మోడీ చంకలో చేరడంతో కూటమిలో కాంగ్రెస్ పెద్దన్నపాత్ర వహించాల్సి వచ్చింది. కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్‌ను ఎన్నుకోవాలన్న భావన అదిలోనే దెబ్బతింది. ఫైర్ బ్రాండ్‌గా పేరుపొందిన మమతా బెనర్జి మొదటినుంచి ఇండియా కూటమిపట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ పెత్తనం ఆమెకు అసలే ఇష్టం లేదు. ఇక కమ్యూనిస్ట్‌ల పాత్ర కూడా అంతంతమాత్రమే. ఏచూరి మరణంతో అదికూఆడా లేకుండా పోయింది. బెంగాల్‌లో అసెంబ్లీ గానీ, పార్లమెంటు ఎన్నికలు గానీ ఏ ఎన్నికల్లో అయినా ఒంటరిపోరే తమ సిద్ధాంతంగా లెఫ్ట్ పార్టీల నేతలు ఎంచుకున్నారు. బెంగాల్‌లో 34 ఏళ్లు అధికారంలో ఉన్నా.. నానాటికీ వామపక్షాలు కనుమరుగు అవుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ పొత్తులో ఒక్క అసెంబ్లీ సీటు గెలిచారు. ఎపిలో అలాంటి అవకాశం కూడా లేదు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులకు కాలం చెల్లింది. బెంగాల్‌లో 48ఏళ్లుగా అధికారానికి దూరమై ఏటికాయేడు పతనమై.. ప్రస్తుతం నామమాత్రంగా మిగిలిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లతో కలిసినా కనీసం ఏ ఎన్నికలలోనూ విజయాన్ని అందుకోలేకపోయారు. పార్లమెంటు ఎన్నికల నాటికి కూటమిలో కీలక పార్టీలు బిజెపికి దీటుగా ఒకే ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలన్న లక్ష్యం లేకుండా పోయింద. ఆమ్‌ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ పరిస్థితి మరోలా ఉంది. ఇష్టం లేకుండానే కూటమిలో చేరినా...లోక్‌సభ ఎన్నికల నాటికి ఢిల్లీలో పొత్తు.. పంజాబ్‌లో లేదు అన్నట్లు వ్యవహరించారు. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఒంటరి పోరాటానికే సిద్ధమయ్యారు. ఆయనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్, మమతా బెనర్జీలు మద్దతు పలికారు. ఢిల్లీలో కాంగ్రెస్ కన్నా ఆప్ బలంగా ఉందన్న వాదనను వీరు తీసుకునివచ్చారు. కాంగ్రెస్‌తో ఉన్నట్లే ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆ పార్టీకి చెక్ పెట్టే ధోరణిలోనే అఖిలేశ్ వ్యవహరించారు. మధ్యప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర ఓటమితో ఆ పార్టీపై ప్రతిపక్షాలలో ముఖ్యంగా కూటమి పార్టీలలో పూర్తిగా నమ్మకంపోయింది. కాంగ్రెస్‌కు దాదాపు అన్ని పార్టీలు దూరమవుతున్నాయి. జమ్మూకశ్మీర్÷–లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కలిసినా, మహబూబా ముఫ్తీ ఒంటరి పోరుకు దిగారు. వయో భారం, అనారోగ్యం కారణంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ అంత చురుగ్గా రాజకీయాల్లో పాల్గొనడం లేదు. ఎన్‌సిపిను అజిత్ పవార్‌వర్గం చీల్చిన తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత శరద్ పవార్ ఇంటికే పరిమితమయ్యారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఇండియా కూటమి పూర్తిగా రద్దయి పోయినట్లయింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ రెండు టర్మ్‌లుగా అధికారంలో ఉంటోంది. పదేళ్లుగా కాంగ్రెస్ ఒక అసెంబ్లీ స్థానం కూడా గెలవలేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బిజెపి, ఆమ్‌ఆద్మీ పార్టీకి మధ్యే అన్నట్లుగా కన్పిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోటీకి సిద్ధమైంది. ఇదో రకంగా ఆప్‌ను దెబ్బతీసే చర్యగానే చూడాలి. ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రాకుండా చూడాలంటే.. ఆమ్‌ఆద్మీ పార్టీకి గంపగుత్తగా మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమిలో కీలక పార్టీలు నిర్వహించాయి. దీంతో సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, శివసేన ఉద్ధవ్ పార్టీ ఆమ్‌ఆద్మీ పార్టీకే మద్దతుగా నిలిచాయి. దీంతో కాంగ్రెస్ ఏకాకి అయింది. ఆ పార్టీకి ఆఖరుకు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా దూరమైంది. ఇండియా కూటమి అన్నది కేవలం పార్లమెంటు ఎన్నికల కోసం ఏర్పడిం దని ఆయన ప్రకటించారు కూడా. దీంతో ఇండియా కూటమి ముక్కచెక్కలైనట్లు స్పష్టమైంది. అయితే కూటమి కట్టడం వల్ల మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు లాభించిందనే చెప్పాలి. అవసానదశలో ఉన్న ఆ పార్టీ విపక్ష స్థాయికి ఎదిగింది. ఇప్పుడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా అన్ని పార్టీలు కూటమి నుంచి వైదొలిగినా కాంగ్రెస్‌కు వచ్చే నష్టం లేదు. కుటుంబం లోని ముగ్గురు సభ్యులు పార్లమెంటులో ప్రవేశించారు. ఇలా అన్ని పార్టీలు కుటుంబపార్టీలుగా మారాయి. కాబట్టి ప్రజలకన్నా కుటుంబ సమస్యలకే వీరు ప్రాధాన్యం ఇస్తున్నారు. పార్లమెంటులో సమస్యలపై చర్చ కూడా అందుకే మొక్కుబడిగా సాగుతున్నాయి. విపక్షాల అనైక్యతను మోడీ తనకు అనుకూలంగా మలచుకుని మూడోసారి ప్రధానిగా దేశాన్ని ఏలుతున్నారు. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కూడా మోడీని నిలదీసే విషయంలో ముందుకు రారని తేలిపోయింది. మొత్తంగా అధికార పక్షాన్ని గట్టిగా నిలదీసే విపక్షం దేశం లేకపోవడం ప్రజల దౌర్భాగ్యం కాక మరోటి కాదు.



ముంబయి, యదార్థవాది ప్రతినిధి, జనవరి18: తాను పెంచి పోషించిన ఉగ్రవాదమే ఇప్పుడు క్యాన్సర్‌లా దహించి వేస్తోందని పాకిస్థాన్‌పై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని 'క్యాన్సర్' వ్యాధితో పోల్చిన ఆయన.. పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశ ప్రజలనే కబళిస్తోందని విమర్శించారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్.. దాయాదిపై విమర్శలు గుప్పించారు. ' మన పొరుగున ఉన్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. అదే ఇప్పుడు వారి పాలిట శాపమైంది. అది క్రమంగా ఆ దేశ రాజకీయాల్లోకీ ప్రవేశిస్తోంది. సీమాంతర ఉ

దేశంగా భారత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి వెనుకబాటుకు తావివ్వకూడదని సూచించారు. పాశ్చాత్య విధానానికి భారత్ వ్యతిరేకమైనప్పటికీ.. వ్యూహాత్మక ప్రయోజనాల కోసం మద్దతిస్తుందని పేర్కొన్నారు. ఆయుధీకరణ విషయంలో భారత్ స్వావలంబన పెంచుకోవాల్సిన అవసరముంద ాన్నారు. భారత్‌ను 'విశ్వబంధు'గా అభివర్ణించిన జైశంకర్.. స్నేహాన్ని పెంచుకుంటూ, సమస్యలను తగ్గించుకుంటూ ప్రపంచ వేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామిగా వ్యవహరిస్తోందని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పరస్పర గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలు అనే మూడు అంశాలే భారత దౌత్య విధానమని స్పష్టం చేశారు. గత పదేళ్లలో వివిధ దేశాలతో జరిగిన ఒప్పందాలు, ప్రపంచ వేదికలపై భారత్‌కు దక్కిన గుర్తింపే అందుకు నిదర్శనమని చెప్పారు.



కోల్‌కతా, యదార్థవాది ప్రతినిధి, జనవరి18 : దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చింది. అతడికి జనవరి 20న శిక్ష ఖరారు చేయనుంది. గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీ కర్ ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన తీవ్ర నిరసనలకు దారితీసింది. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐ స్వీకరించి, విచారిస్తోంది. దీనిలో భాగంగా ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగ పత్రంలో ప్రస్తావించలేదు. ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్ ఛార్జి అభిజిత్ మండల్‌ను అరెస్టు చేసింది. సాక్ష్యాలు తారుమారుచేశారన్న ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. తర్వాత వారికి ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ లభించింది. వారు అరెస్టయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ ఛార్జ్‌షీట్‌ను ఫైల్ చేయకపోవడంతో ఈ బెయిల్ లభించింది. ఇదిలా ఉంటే.. తీర్పు నేపథ్యంలో కోర్టు వద్ద భారీగా భద్రతాసిబ్బందిని మోహరించారు.

# తిరుమలలో అపచారాలకు ఎవరిది బాధ్యత

## మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ ప్రశ్న



తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి18 : తిరుమల విషయంలో గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి టిటిడికి అండగా ఉండగా జరుగుతున్నది ఏంటని టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి విమర్శించారు. శనివారం కరుణాకర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో విజిలెన్స్ నిఘా పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. చంద్రబాబు పాలనలో మద్యం, మాంసం తిరుమలలో పట్టుబడుతున్నాయని ఆరోపించారు. శ్రీవారి ఆలయానికి సమీపంలో గుడ్డు బిర్యాని పట్టుబడింది అంటే టిటిడి వైఫల్యం మరోసారి బుట్టదాఖలైందని ధ్వజమెత్తారు. మారణాయుధాలతో వచ్చినా పట్టించుకోలేని పరిస్థితికి తీసుకువచ్చారని అన్నారు. ఎల్లో మీడియా ద్వారా అబద్ధపు ప్రచారాలు చేశారని ఆరోపించారు. టిడిపి నాయకుల సేవలో టిటిడి చైర్మన్ పనిచేస్తున్నారనీ, భక్తులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తిరుమల కొండపై ఎర్ర చందనాన్ని స్మగ్లింగ్ చేస్తూ 4 సార్లు పట్టుబడ్డారని అన్నారు. 40 సార్లు పట్టుబడకుండా తప్పించుకు తిరిగి ఉంటారు అని చెప్పారు. లడ్డు ప్రసాదం విషయంలో తమపై నింద మోపారనీ, తమపై నేరారోపణలు చేశారని ధ్వజమెత్తారు. వీటన్నిటిపై పవన్ కళ్యాణ్ , చంద్రబాబు ను ప్రశ్నించాలని కరుణాకర రెడ్డి కోరారు.

# 20 నిముషాల్లో ప్రాణాలతో బయటపడ్డా

## షేక్ హసీనా బయటపడ్డ ఘటనపై ఆడియో విడుదల



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి18 : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన ఓ ఆడియో రిలీజైంది. గత ఏడాది ఆగస్టులో ఆమె ప్రాణభయంతో దేశ విడిచి పరారైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ఆన్‌లైన్‌లో ఆమె ఆడియోను రిలీజ్ చేసింది. తన ప్రాణాలు కాపాడిన అల్లాకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది. రాజకీయ ప్రత్యర్థులు తనను చంపేందుకు కుట్ర పన్నినట్లు ఆమె చెప్పింది. సోదరి రెహానాతో కలిసి ఆగస్టు 5వ తేదీన హసీనా ఢిల్లీకి చేరుకున్న విషయం తెలిసిందే. కేవలం 20 నుంచి 25 నిమిషాల తేడాలోనే ప్రాణాలను దక్కించుకున్నానని, ఆగస్టు 21న జరిగిన సజీవంగా ప్రాణాలతో బయటపడిన ఫీలింగ్ కలుగుతున్నట్లు ఆమె వీడియోలో తెలిపారు. కోటలిపారాలో బాంబు దాడి, ఆగస్టు 5, 2024 అటాక్ నుంచి అల్లా తనను కాపాడినట్లు ఆమె చెప్పారు. బంగ్లా భాషలో ఆమె ఆడియో ఉన్నది. 2004, ఆగస్టు 21వ తేదీన హసీనాపై గ్రేనేడ్ అటాక్ జరిగింది. అప్పుడు ఆమె గాయాలతో బటయపడ్డారు. ఇంకా దేశానికి ఏదో చేయాలని అల్లా ఆశిస్తున్నారని, అందుకే తాను ప్రాణాలతో ఉన్నట్లు ఆమె తెలిపారు.తాను తీవ్రమైన బాధలో ఉన్నట్లు ఆ ఆడియోలో తెలిపారు. తనకు దేశం లేదని, ఇళ్లు లేదని, అన్నింటినీ తగలబెట్టేశారని ఆమె పేర్కొన్నారు.

# సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్



**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి18 : సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచు కోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే




పాట్నా, యదార్థవాది ప్రతినిధి, జనవరి18 : దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన' సంవిధాన్ సురక్ష సమ్మేళన్ ' కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ' బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్‌ఎస్‌ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. ' అని రాహుల్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్ర్యం÷–ర విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు. మోహన్‌భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

# 13 కిలోమీటర్లు..13 నిమిషాలు..

## గుండె తరలింపునకు మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : గుండె ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ కోసం చేపట్టిన ప్రక్రియలో హైదరాబాద్ మెట్రో కీలక పాత్ర పోషించింది. నగరంలోని ఎల్‌బీనగర్‌లో ఉన్న కామినేని ఆస్పత్రి నుంచి దాత గుండెను లక్డీకపూల్‌లో ఉన్న గ్లెనిగేల్స్ గ్లోబల్ ఆస్పత్రికి అత్యంత వేగంగా తరలించారు. దీని కోసం హైదరాబాద్ మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేసింది. ఎటువంటి ఆటంకాలు, ఆలస్య లేకుండా.. అతివేగంగా దాత గుండెను ట్రాన్స్‌పోర్ట్ చేసింది. గ్రీన్ కారిడార్ ద్వారా సుమారు 13 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 13 నిమిషాల్లోనే చేరుకున్నారు. ఈ రూట్లో 13 స్టేషన్లు దాటేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది. గుండె తరలింపులో ఆలస్యం కావొద్దు అన్న ఉద్దేశంతో మెట్రో రైలులో దాన్ని పంపింపారు. జనవరి 17వ తేదీన రాత్రి 9.30 నిమిషాల సమయంలో మెట్రో రైలు ద్వారా డోనార్ గుండెను తరలించారు. చాలా సునిశితమైన ప్లానింగ్, మెట్రో రైలు.. వైద్యులు, ఆస్పత్రి వర్గాల సహకారంతో ఆ ప్రయత్నం సఫలమైనట్లు తెలుస్తోంది.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి18 : లక్షలాది మంది ముందే దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనని పెళ్లి చేసుకొని భార్యగా ఇంటికి తీసుకొచ్చారని ఆయన సతీమణి లక్ష్మీ పార్వతి తెలిపారు. 29 ఏళ్లుగా దుర్మార్గులు తనని వేధిస్తున్నారని, ఇప్పటికీ తన జీవితాన్ని నాశనం చేయడానికి కొందరు దుర్మార్గులు ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ ఆనందం కోసం, ఆరోగ్యం కోసం సేవ చేశానని, చివరికి కొందరి కుతంత్రాల వల్ల ఆయన తనని వదిలేసి వెళ్ళిపోయారన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ 29 వర్ధంతి సందర్భంగా ఎన్‌టిఆర్ ఘాట్ వద్ద లక్ష్మీ పార్వతి నివాళుల్పరించారు. అనంతరం ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్‌టిఆర్ దూరం కావడంతో 29 ఏళ్లుగా మనోవేదనపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి వారు సోషల్ మీడియాలో తన ఫోన్ నంబర్ పెట్టడంతో రోజుకు 1000 మంది ఫోన్ కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు అనుకున్నా అనుకోకున్న విూ అత్తాగారినేనని, ఇలాంటి అవమానం జరుగుతుంటే బాబు చూస్తూ ఉంటారా? అని ప్రశ్నించారు. తన దగ్గర డబ్బులు ఉన్నాలేకున్న ఎవరినీ చేయిచాచి అడగలేదని, ఎన్‌టిఆర్ గౌరవం కాపాడేలా బ్రతుకుతున్నానని, తన మీద కక్ష ఎందుకు అని అడిగారు.

అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క కావాలంటే తప్పకుండా ఆర్‌ఎస్‌ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషనే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

# 22న వినీలాకాశంలో అద్భుత దృశ్యం

## ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు




న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : వినీలాకాశంలో ఈ నెల 22న అద్భుత దృశ్యం ఆవిష్కృతం కాబోతున్నది. ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు వచ్చి కనువిందు చేయనున్నాయి. ఆయా గ్రహాలు ఎలాంటి బైనాక్యులర్ల సహాయం లేకుండానే నేరుగా చూసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 22వ తేదీ నుంచి 31 వరకు గ్రహాలు ఒకో వరుసలోకి రాబోతున్నాయి. గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహాలు ఒకే వరుసలోకి రావడాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలు ఒకే వరుసలోకి రానున్నాయి. చాలా అరుదుగా గ్రహాలన్నీ ఒకే వరుసలోకి వస్తుంటాయి. ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు. వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి. గ్రహాలు ఏవీ అంతరిక్షంలో వరుస క్రమంలో ఉండవు. కానీ, మనకు భూమిపై నుంచి చూసిన సమయంలో ఒకే వరుసలో దర్శనమిస్తాయి. ఈ దృశ్యాన్ని బైనాక్యులర్స్ ద్వారా చూస్తే మాత్రం మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శుక్రుడు, కుజుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్‌లను చూసేందుకు ఫిబ్రవరి ప్రారంభం ఉత్తమమైన సమయంగా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. ఇక మార్చిలో అరుణగ్రహం, బృహస్పతి, యురేనస్, వీనస్, నెప్ట్యూన్, శని, మెర్క్యురీ గ్రహాలు ఒకేవరుసలోకి వచ్చి కనువిందు చేయనున్నాయి. దీన్ని గ్రేట్ ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా పిలుస్తారు. ఈ ఖగోళవిందును టెలిస్కోప్ సహాయం లేకుండా చూడొచ్చు. కానీ, స్పష్టంగా నాలుగు గ్రహాలు మాత్రమే కనిపిస్తాయి. నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు టెలిస్కోప్ అవసరమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి ఆకాశంలో ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుంది. ఆ సమయంలోనే అన్ని గ్రహాలు ఒకేవరుసలో దర్శనమిస్తాయి. రాత్రి 11.30 గంటల తర్వాత మళ్లీ కనిపించవు. కానీ, బృహస్పతి, మార్స్, యురేనస్ గ్రహాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మళ్లీ కనిపించకుండా పోతాయి. ఈ నెల 22 నుంచి 31 వరకు ఆయా గ్రహాలను భూమిపై నుంచి నేరుగా చూడొచ్చు. శని, బుధుడు, నెప్ట్యూన్ సూర్యాస్తమయం సమయంలో సూర్యుడికి దగ్గరగా వెళ్తాయి. మెర్క్యురీ, శని, నెప్ట్యూన్ సూర్యుడికి చాలా దగ్గరగా వెళ్లడంతో గ్రహాలు భూమిపైకి కనిపించడం తగ్గిపోతుంది. శుక్ర గ్రహం సైతం అంతగా కనిపించేందుకు ఛాన్స్ ఉండదు. బృహస్పతి, అంగారకుడు, యురేనస్ సైతం మాత్రమే కొద్దివారాల పాటు అలాగే ఉంటాయి.

# ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం పని

-మంచికోసం మైండ్‌సెట్ మార్చుకోవాలన్న చంద్రబాబు
-స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' ప్రారంభం
-లోకేశ్‌ను డిప్యూటీ సిఎం చేయాలంటూ శ్రీనివాసరెడ్డి ప్రతిపాదన




కడవ, యదార్థవాది ప్రతినిధి, జనవరి18: ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం పని చేయాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తరతరాలుగా వస్తున్న అలవాట్లు త్వరగా పోవు. మంచి అలవాట్లు పాటించేందుకు చాలా సమయం పడుతుంది. చెడు ఆలోచనలు, చెడు పనులు చేయకుండా మన మైండ్‌ను నిత్యం మనమే కంట్రోల్ చేయాలి. ఇల్లు, పరిసరాలు బాగుంటేనే మంచి ఆలోచనలు వస్తాయి. ఆహ్లాదకర వాతావరణం ఉంటేనే ఏదైనా సాధించగలం. పని ప్రాంతాన్ని కూడా అందరూ శుభ్రంగా ఉంచుకోవాలని సీఎం సూచించారు. 'స్వచ్ఛ ఆంధ్ర' కోసం అందరూ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కడప జిల్లా మైదుకూరులో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'మన దేశం పరిశుభ్రంగా ఉండాలని గాంధీజీ తపించారు. ప్రధాని మోదీ సారథ్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాం. పారిశుద్ధ్య సాధన దిశగా దేశ ప్రజలంతా చేతులు కలపాలి. జపాన్‌లో రోడ్లు కూడా ఎంతో పరిశుభ్రంగా ఉంటాయి. అక్కడ కాగితం కూడా జేబులో పెట్టుకుని ఇంట్లోని చెత్తబుట్టలో వేస్తారు. మనం మాత్రం ఇంట్లో ఉండే చెత్తను రోడ్డుపై పోస్తున్నాం. గతంలో ఏ ఊరు వెళ్లినా చెత్తాచెదారం కనిపించేది. గ్రామాల్లో మహిళల పరిస్థితి చూసి ఎంతో బాధపడే వాడిని. ఆరోజుల్లో వంట చేయడం మహిళలకు నరకంగా ఉండేది. దీపం కార్యక్రమం కింద ఆనాడు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. ఇప్పుడు దీపం-2 కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆరోజు మేం ఇచ్చిన నివేదిక మేరకు స్వచ్ఛభారత్ కార్పొరేషన్ తెచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం సేవకులుగా పనిచేస్తామని చాలా మంది వచ్చారు. సమాజహితం కోసం కష్టపడేవారిని మనమంతా గుర్తించాలి. మైదుకూరులో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాం అని అన్నారు. ఇదిలావుంటే విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి లోకేశ్‌ని ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ప్రమోట్ చేయాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మైదుకూరు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆయన కోరారు. రాష్ట్రాభివృద్ధి కోసం లోకేశ్ చేస్తున్న కృషిని గుర్తించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. అన్ని రకాలుగా యువతను పోత్సహించే విధంగా ఐటీ, పారిశ్రామిక రంగాలకు చెందిన అనేక పరిశ్రమలను ఏపీకి తెచ్చేందుకు లోకేశ్ విశేష కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో పార్టీకి, యువతకు భరోసా ఇవ్వాలంటే లోకేశ్‌ను డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేయాలంటూ సీఎం చంద్రబాబు ఎదుట శ్రీనివాసరెడ్డి ప్రతిపాదనలు పెట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నదుల అనుసంధానం ద్వారా కరవు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడని, రెండేళ్లల్లో దాన్ని పూర్తి చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమకు గోదావరి నీటిని తీసుకువస్తామని, సీమ రైతులు మీసం తిప్పేలా చేస్తానని సీఎం చెప్పారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకూ గోదావరి నీటిని తీసుకువస్తామని, బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవిత ఆశయమని చంద్రబాబు చెప్పుకొచ్చారు. కడప స్టీల్‌ప÷-లాంట్, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ త్వరలోనే పూర్తి చేసి ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. జనవరి చివరికల్లా వాట్సాప్ గవరెన్స్ తీసుకొస్తామని, గండికోటను టూరిజం హబ్‌గా చేస్తామని తెలిపారు.

# సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి18 : ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷-డ్గ÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్‌ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్‌ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ

## మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం

## దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి

ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబసభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు. హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, లక్ష్మీపార్వతి, ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

### తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం

తెలంగాణలో టీడీపికి ఇంకా ఎనలేని ఆదరణ ఉందని, త్వరలోనే టీడీపీకి పూర్వ వైభవం తేస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మళ్లీ విస్తరిస్తామని, ఈ దిశగా చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నారా లోకేశ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.60 లక్షల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని, పార్టీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందంటూ వ్యాఖ్యానించారు. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. తెలంగాణలో టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉన్నదని, స్వచ్ఛందంగా 1.6 లక్షల మంది సభ్యత్వాలు పొందడమే దానికి ఉదాహరణ అని చెప్పారు. తమకు ఇక్కడ ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోయినా ఇంతమంది సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఇక్కడ కూడా పార్టీ కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు.

# అప్పుడే పుట్టిన పాపకు ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చని వైద్యుల సలహాలు అక్షరాల నిజమని నిరూపించారు 108 సిబ్బంది. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన శిశుకు శ్వాస ఇబ్బందులు తలెత్తాయి. వైద్యుల సూచన మేరకు వెంటనే చిన్నారిని 108 అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా చిన్నారి గుండె ఆగిపోయింది. వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఆ చిన్నారికి సీపీఆర్ చేశారు. పైలట్ నవీన్, ఈఎంటీ రాజు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడి ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆ చిన్నారి వైద్యుల పర్యవేక్షణలో పూర్తిగా కోలుకుంటుంది. సకాలంలో సీపీఆర్ చేసిన 108 సిబ్బందిని చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పలువురు ప్రశంసించారు.

# గుండు బాలరాజు మృతి, బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

## మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : మెదక్ పట్టణం నవపేట కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ కార్యకర్త గుండు. బాలరాజు శనివారం మృతి చెందగా ఈ విషయం మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ ద్వారా తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి, కృష్ణ రెడ్డి, లు శనివారం మెదక్ పట్టణంలోని నవపేట్ కు చేరుకొని బాలరాజు పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. బాలరాజు కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలరాజు మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో మాతోపాటు చురుకుగా పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు.పార్టీ పిలుపుమేరకు అన్ని కార్యక్రమంలో చురుకైన కార్యకర్తగా పనిచేశాడని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ పరంగా కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కౌన్సిలర్ లు విశ్వం, ఆర్కే. శ్రీనివాస్, జయరాజ్, రమేష్,రాజు కుమార్ తదితరులు ఉన్నారు.





సేకరణ తమకు అనుకూలంగా చేసుకున్నారు. తమకు అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే అభిప్రాయ సేకరణకు ఆహ్వానించి వారితో నమ్మత జపం చేయించుకున్నారు. అభిప్రాయాలు తెలిపిన వారిలో ఒకరు కూడా ఆ కంపెనీ వల్ల జరిగే నష్టాలను, వ్యర్థలను, ప్రజలు కలిగే హానిని ప్రస్తావించకపోవడం విశేషం. ప్రశ్నించేందుకు సిద్ధమైన సిపిఎం ప్రజా సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్లోనే ఉంచారు. ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి అయ్యేంతవరకు వారిని స్టేషన్లో ఉంచి ఆ తర్వాత విడుదల చేశారు. వందలాదిమంది పోలీసు బందోబస్తు నడుమ ప్రజాభిప్రాయల సేకరణ చేసి ప్రశాంతంగా ముగిసిందని ప్రకటించుకున్నారు.

## ఇలా...జరిగింది...! దామరచర్ల మండలంలోని గణేష్‌పాడు వద్ద

గల పెన్నా సిమెంట్(అంబుజా) కంపెనీ గనుల విస్తరణ, సున్నపురాయి ఉత్పత్తి పెంపుపై శనివారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. 2002లో పెన్నా సిమెంట్స్‌ను నెలకొల్పగా గత నాలుగు నెలల క్రితం ఈ ప్లాంట్‌ను అదాని గ్రూప్ కొనుగోలు చేసింది. అనధికారికంగా గనుల విస్తరణ జరిగినప్పటికీ వివిధ కారణాల వల్ల పీసీబీ ప్రజాభిప్రాయ సేకరణను రెండుసార్లు వాయిదా వేశారు. ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడంతో పరిశ్రమ సమీపంలో అధికారులు సమావేశాన్ని నిర్వహించి ప్రజల అభిప్రాయాలు స్వీకరించారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో గణేష్‌పాడు పరిధిలో 304 హెక్టార్ల భూమిని సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యపహాడ్ పరిధిలో 50 హెక్టార్లలో మైనింగ్ లీజు ఉండగా 354 హెక్టార్ల సున్నపురాయి గనులను విస్తరించి ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏడాదికి 1.5మిలియన్ టన్నుల నుంచి1.8 మిలియన్ టన్నులకు పెంచేందుకు అనుమతికై పరిశ్రమ యాజమాన్యం దరఖాస్తు చేసుకోగా శనివారం భారీ పోలీసు బందోబస్తు నడుమ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. కాగా లగచర్లలో ఫార్మాసిటికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంతోపాటు, ఇటీవల రామన్నపేటలో అదాని గ్రూప్ నూతన పరిశ్రమ ఏర్పాటుపై ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించగా ఏర్పడిన ఉద్రిక్తలను దృష్టి ఉంచుకోని గణేష్‌పాడులో అలాంటి పరిస్థితులు నెలకొనకుండా సూర్యాపేట, నల్లగొండ జిల్లాల ఎస్పీలు సన్ ప్రీత్‌సింగ్, శరత్‌చంద్రపవార్‌ల ఆధ్వర్యంలో ఐదుగురు డీఎస్పీలు, పది మంది సీఐలు, 30 మంది ఎస్ఐలతో కూడిన సుమారు 500 మంది పోలీసులు మోహరించడంతో పాటు ఆందోళనలకు పాల్పడే వారిని ముందుగా గుర్తించి పలువురు ప్రజా సంఘాల, ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

## -ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పరిశ్రమ యాజమాన్యం సమీప గ్రామ ప్రజల మౌలిక వసతులకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం గణేష్‌పాడులో గల పెన్నా(అంబుజా) సిమెంట్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని గణేష్‌పాడు, వాడపల్లి, శూన్యం పాడు గ్రామాల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి సీఎస్ఆర్ నిధులతో విద్యుత్, తాగునీరు, విద్య, వైద్యం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పరిశ్రమ యాజమాన్యం నడుచుకోవాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా కాలుష్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. తాగునీరు కల్పించాలని కోరగా పరిశ్రమ యాజమాన్యం అన్ని వసతులు కల్పిస్తామని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామి ఇచ్చింది. సభలో 12 మంది తమ అభిప్రాయాలు తెలుపగా 50 మంది లిఖితపూర్వకంగా అభిప్రాయాలను అధికారులకు అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ విజయలక్ష్మీ, సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబ్యునల్‌ను ఆశ్రయిస్తాం ... నక్క " (శూన్యం పాడు)

ప్రజలకు ఇబ్బంది కలిగించడంతో పాటు కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమపై గతంలో ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాం. ప్రస్తుత ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలని చెప్పినప్పటికీ నిర్బంధాలు, ముందస్తు అరెస్టులతో ప్రజాభిప్రాయ సేకరణకు రాకుండా అడ్డుకున్నారు. ఈ విషయంపై మరోసారి ట్రిబ్యునల్‌ను ఆశ్రయిస్తాం.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : రోడ్లపై జరిగే వాహనాల ప్రమాదాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ సుధాకర్ పి. వి.సి.ఫ్యాక్టరీలో పని చేస్తున్న సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే వ్యక్తితో పాటు, పక్కన ఉన్న వ్యక్తి తప్పనిసరిగ సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చు అన్నారు. వాహనదారులు రోడ్లు దాటేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా చూసుకొని రోడ్డు దాటాలని చెప్పారు. ప్రభుత్వం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక ఆచరించాలని తెలిపారు. వాహనదారుడు తన వాహనాన్ని పార్కు చేసేటప్పుడు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో ప్రజలకు, ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ చేయాలని కోరారు. వాహనాల లైట్లను లైట్ ను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని చెప్పారు. వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ ఇస్తూ, ముందు వెనక చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. క్రమం తప్పకుండా మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు. అవగాహన కార్యక్రమంలో సుధాకర్ పివిసి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మీ లామహదేవ్ ఈ కార్యక్రమంలో మోటార్ రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి, ఏ ఆదిత్య, వెంకటేష్, సహాయ వాహన అధికారులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో పద్మ సేవలు అభినందనీయం



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : సమాజ సేవలో లకుమారపు పద్మ సేవలు అభినందనీయమని వాసవి క్లబ్ ఐఈసి ఆఫీసర్ లు శింగిరికొండ రవీందర్ తోట శ్యాం ప్రసాద్ లు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో వాసవి వనిత క్లబ్ ట్రెజరర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా నాయకురాలు పద్మ పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు చీరలు పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ లకుమారపు పద్మ, సీతారామచంద్రస్వామి దేవాలయం ధర్మకర్తగా, సమాజసేవకురాలుగా సేవలందించారని కొనీయాడారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు వరద బాధితులకు లక్ష రూపాయలు విలువ గల నిత్యవసర సరుకులు సేకరించి పంపిణీ చేయడం జరిగిందని కొనియాడారు. ఆమె కుమారులు విదేశాల్లో స్థిరపడ్డ కూడా వారి ద్వారా ఎంతోమంది కి ఆర్థికంగా సహకరించారని తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లకుమారపు రాములు,వాసవి క్లబ్ అడిషనల్ సెక్రటరీ తల్లాడ సోమయ్య, గోసేవ డిస్టిక్ ఇంచార్జ్ మిట్టపల్లి రమేష్, గుండా సుదామాదురి,వనమా అనురాధ,వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి,కార్యదర్శి పాలవరపు భవాని,ఫాస్ట్ ప్రెసిడెంట్ పసుపర్తి జ్యోతి, వైస్ ప్రెసిడెంట్ ఊటూకూరి కవిత, గుడుగుంట్ల లక్ష్మి, మిర్యాల అరుణ, బెలిదే లక్ష్మి, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

-శకటాలు, స్టాల్స్ ఏర్పాటు.

-ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు.

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం ఐడిఓసి ప్రదాన సమావేశ మందిరం నందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 76వ గణతంత్ర వేడుకలను స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించుటకు అధికారులు ముందు ప్రణాళికలు రూపొందించుకొని సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అధికారులకు, సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రాలు ఇచ్చుటకు గాను సంబంధిత శాఖాధిపతులు తమ సిబ్బంది పేర్లను 21తేది కల్లా పంపించాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న 6 గ్యారంటీ పథకాల ప్రచారంపై శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, సంస్కృతికకార్యక్రమాలు నిర్వహించాలని,మున్సిపల్ శాఖ త్రాగునీరు,శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ జనార్దన్ రేడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ నందు వేదాంత భజన మందిరంలో శనివారం గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం, పునర్వసును పురస్కరించుకొని సీతారామచంద్ర మాస కళ్యాణ, మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గోదాదేవి రంగనాథ కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, పట్టు వస్త్రాలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సమర్పించారు. వేద మంత్రోచ్ఛరణలు, సాంప్రదాయ పద్ధతిలో శాస్త్రోక్తకంగా దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు, రామానుజా చార్యులు, ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదాంత భజన మందిరం దేవాలయ కమిటీ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నకిరేకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, సోమ సుమన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, బోనగిరి వెంకటేశ్వర్లు, శీలా శంకర్, దంతాల సందీప్, అంతటి వెంకటేష్, వీరవెల్లి రామ్మూర్తి, ఓరుగంటి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతులకు మేలు

### 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, మహిళలను కొటిస్వరులను చేయడమే లక్షం మంత్రి కొండ సురేఖ



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : రంగనాయకసాగర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసిన చేసిన రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ. ఈ సందర్బంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రైతులకు సంతోష కరమైన రోజు రంగనాయక సాగర్ నీటి నిల్వ సామర్థ్యం 3 టీఎంసీలు.. ప్రస్తుతం 2.44 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ఎడమ కాలువ 21.72 కిలోమీటర్లు, ఆయకట్టు 70 వేల ఎకరాలు, ఎడమ కాలువ సామర్థ్యం 512 క్యూసెక్కులు, కుడి కాలువ పొడవు 23.85 కిలోమీటర్లు, ఆయకట్టు 40 వేల ఎకరాలు, కాల్వ సామర్థ్యం 2.9 క్యూసెక్కులు, ప్రస్తుతం ఎడమ కాల ద్వారా నీటిని విడుదల చేశామని, ఏడుమ కాలువ ద్వారా సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల జిల్లలకు సాగునీరందుతుందని, మొత్తం 1 లక్ష 10 వేల ఎకరాలకు సాగు నీరు అందించాల్సి ఉండగా ప్రస్తుతం 42 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందుతుందని, సిద్దిపేట, సిరిసిల్ల, మానకొండూరు, హుస్నాబాద్, జనగామ నియోజకవర్గాలలోని 10 మండలాలు, 84 గ్రామాలలో పంట పొలాలకు సాగునీరందుతుందని, 166 చెక్ డ్యామ్ లు నింపబడుయాయి ఇంకా కొంత పని జరిగితే రంగనాయకసాగర్ నుండి నిర్ణిత లక్ష్యం మేరకు నీటిని ఉపయోగించే వీలుంది. ప్రభుత్వం రంగనాయక సాగర్ పెండింగ్ పనులు పూర్తి చేసి పూర్తి స్థాయిలో నీటిని అందిస్తామని మంత్రి అన్నారు. , ప్రజా ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంచామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. జనవరి 26 నుండి రైతు భరోసా 12 వేలు ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ కానుక కింద భూమిలేని ఉపాధి హామీ కూలీలకు 12 వేలు , కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం తరుపున రైతులకు అంతా మంచే జరగాలని కోరుకుంటున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, ఇరిగేషన్ అధికారులు తదితరులు. పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేద కుటుంభానికి ఇందిరమ్మ ఇండ్లు



దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : దుబ్బాక మండలంలోనీ హబ్సిపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పై జరుగున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్చి మంత్రి శ్రీమతి కొండా సురేఖ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు సంబంధించిన పథకాల అమలు విధివిధానాలు, లబ్దిదారుల ఎంపిక, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను పరిశీలించాను. ఈ మొత్తం ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా మిస్ కాకుండా అధికారులు, సూపర్వైజరి ఆదికారులూ క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు సర్వే వివరాలను తెలుసుకుంటు అసలైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు అందేలా అధికార యంత్రాంగం పని చేస్తుందని, రాజకీయ ప్రమేయం లేకుండా, మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, ఆర్డీఓ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## -మంత్రి పొన్నం ప్రభాకర్





హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : హుస్నాబాద్ నియోజక వర్గంలో 12.83 కోట్లతో కొహెడ,చిగురు మామిడి మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ శంఖు స్థాపన చేశారు. అందులో బాగంగా మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ,లాకర్, గోదాం ను రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రైతులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందించుతామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రం నుండి గ్రామాలకు రోడ్ల అభివృద్ధి చేస్తున్నామని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. మహిళలు న్యాక్ , సెట్విన్ ద్వారా శిక్షణ పొందిన ఆర్థిక వృద్ధి సాధించాలని తెలిపారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తమని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంచామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. జనవరి 26 నుండి రైతు భరోసా 12 వేలు ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ కానుక కింద భూమిలేని ఉపాధి హామీ కూలీలకు 12 వేలు , కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం తరుపున రైతులకు అంతా మంచే జరగాలని కోరుకుంటున్న, కొహెడ సింగిల్ విండో కార్యాలయ భవనం, లాకర్ , గోదాం ప్రారంభం చేసుకున్నాం. నేను మార్క్ ఫెడ్ చైర్మన్ గా, రవీందర్ రావు సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ గా ఒకే సమయంలో చేశాం.సహకార సంఘాలకు రాజకీయ పార్టీల నుండి ఎన్నికల జరగవు. ఈ సహకార సంఘాలు టర్మ్ 2025 ఫిబ్రవరి 14 తో ముగుస్తుంది. 2005 లో కరీంనగర్ సహకార సంఘ అధ్యక్షుడిగా పని చేశా, అప్పటి ఉమ్మడి జిల్లాలో 208 సహకార సంఘాలు ఉన్నాయి.అవి నిర్వీర్యం అయి చాలా సంఘాలు ఎత్తివేశారు, రాబోయే కాలంలో కొత్త సహకార సంఘాలు ఏర్పాటు సహకార సంఘాల సంఖ్య పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. సంఘం నష్టాల బారిన పడకుండా ఎక్కువ సంఖ్యలో రైతన్నలు సంఘంగా ఏర్పాటు కావాలి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సహకార సంఘాల అభిప్రాయాలు తీసుకుంది. భూమి ఉన్న ప్రతి రైతు అందులో సభ్యులుగా ఉండలని ప్రభుత్వం ఆలోచన ప్రతి రైతు సహకార సంఘాలు లో చేరాలని సహకార వాదిగా నేను చెప్తున్నానన్నారు.ఎక్కడ అవినీతి ఆస్కారం లేకుండా రైతులకు ఎరువులు, విత్తనాలు అందడానికి సహకార సంఘం ఉపయోగపడుతుంది. సహకార సంఘంతో చిగురు మామిడి లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకున్నాం. రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల మార్పిడి చేయాలి.సహకార సంఘాలు వారికి శిక్షణ సహాయ సహకారాలు అందించి ఆదాయం ఎక్కువ వచ్చే పంటలు వేసేలా తోడ్పడాలి. సహకార సంఘాల



పటిష్టత రైతులకు ఆధారంగా ఉంటుంది.రాజకీయాలకు అతీతంగా సహకార వాదిగా విజ్ఞప్తి చేస్తున్నా. భూమి ఉన్న ప్రతి రైతు సహకార సంఘాల్లో సభ్యులుగా ఉండాలి. అలాగే ప్రభుత్వం 2 లక్షల లోపు ఉన్న వారికి స్పష్టంగా రుణమాఫీ చేశాం.కుటుంబ నిర్ధారణ చేసిన వారి కూడా రుణమాఫీ అయింది.ఎవరికైనా 2 లక్షల లోపు ఉండి రుణమాఫీ కానట్లయితే వ్యవసాయ అధికారిని కలిసి పిర్యాదు చేయండి.2 లక్షల పైన ఉన్న వారికి 2 లక్షల వరకు రుణమాఫీ చేయడానికి షెడ్యూల్ ఇచ్చి రుణమాఫీ ఇస్తాం. రెండు లక్షల పైన ఎంతైనా కావచ్చు ఆపై మొత్తాన్ని రైతు చెల్లించినట్లయితే మిగిలి ఉన్న రెండు లక్షల కి ప్రభుత్వం రుణమాఫీ చేసేందుకు షెడ్యూలు తయారు చేస్తుంది,26 జనవరి నుండి రైతు భరోసా 12 వేలు ఇస్తున్నాం ,భూమి లేని ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12 వేలు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. అంతరం కొహెడ 4.35 కోట్లు, చిగురు మామిడి మండలంలో 8.48 కోట్లతో శంఖు స్థాపనలు చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని చంచల్ చెరువు పల్లి నుండి వెంకటేశ్వర్ల పల్లి వరకు 1.20 కోట్లతో రోడ్డు నిర్మాణానికి, శ్రీరాముల పల్లి లో 12 లక్షల రూపాయలతో అంగన్ వాడి -2 భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కోహెడ మండల కేంద్రంలో ఓపెన్ జిమ్ ను ప్రారంభించి, ఓపెన్ జిమ్ లో పలు ఎక్సర్ సైజ్ లు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అంగన్ వాడి -2 వద్ద అంగన్ వాడి ,ప్రి ప్రైమరీ స్కూల్ పిల్లలకు యూనిఫార్మ్ పంపిణీ చేశారు. పిల్లలతో రైమ్స్ పాడించి ఉత్సాహాన్ని నింపారు. కొహెడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి మరియు నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ట్రక్షన్ సహకారంతో కుట్టు మిషన్ల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కొహెడ మండలం తంగలపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, ఓపెన్ జిమ్ లను ప్రారంభించారు. నారాయణ పూర్ గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంఖు స్థాపన చేశారు.కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలో 8.48 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంఖు స్థాపన చేశారు. నవాబ్ పేట లో 20 లక్షల రూపాయల తో అంగన్ వాడీ భవన నిర్మాణానికి, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చిగురు మామిడి మండలం కొండాపూర్ గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో సుందరగిరి నుండి వయ బంజేరుపల్లి మీదుగా చిగురు మామిడి ఎక్స్ రోడ్డు వరకు 222.00 లక్షలతో బీటీ రోడ్డు 35 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలకు శంఖు స్థాపన చేశారు. చిగురు మామిడి మండల కేంద్రంలో చిగురుమామిడి నుండి పీచుపల్లి వరకు 2.97 కోట్ల తో బీటి రోడ్డు నిర్మాణానికి %ఽ% 45 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణము డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన, చిగురు మామిడి బైపాస్ రోడ్డు నుండి రేకొండ వరకు 1.97 కోట్లతో బీటి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.చిగురు మామిడి మండలం రామంచ లో 12 లక్షల రూపాయలతో అంగన్ వాడి భవనానికి శంఖు స్థాపన చేశారు. మంత్రి తోపాటు సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్,కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీవోలు రామ్మూర్తి, మహేష్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు ,డైరెక్టర్లు ,హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య , కోహెడ , సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బొయిని నిర్మల ,దొంత సుధాకర్ మంద ధర్మయ్య బస్వరాజ్ శంకర్ కర్ర శ్రీహరి తర ముఖ్య నేతలు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : నర్సంపేట పట్టణంలో అక్రమణకు గురైనటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని శనివారం మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ, నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిని సంక్రాంతి సెలవుల్లో ఎవరు లేని సమయంలో కొందరు వ్యక్తులు ఆక్రమించడానికి చదును చేయడం జరిగిందన్నారు. అక్రమణకు గురైన విషయాన్ని డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్థలాన్ని పరిశీలన చేయాలని ఆదేశాలు జారిచేశారాణి తెలిపారు.ఎమ్మెల్యే ఆదేశానూసారం స్థలాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఎస్.డి.ఎఫ్ నిధులతో కాంపౌండ్ వాల్ కోసం 15 లక్షల రూపాయలు కేటాయించారని శ్రీనివాస్ తెలిపారు.అదేవిధంగా నూతన తరగతి గదుల నిర్మాణానికి 20 లక్షల రూపాయలు కేటాయించి గదుల నిర్మాణం పూర్తి చేయడం కూడా జరిగిందని మరొక మూడు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు కూడా పంపించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలను కాపాడాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో వాటి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నాడని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని ఆక్రమించిన విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలియజేయడం జరిగిందని అక్రమార్కులు ఎవరైనా ఉపేక్షించేది లేదని ప్రభుత్వ భూములు కబ్జా చేయాలనుకునే వారిపై చట్టప్రకారం శిక్ష పడేలా చూస్తామని అయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చక్కెర నియంత్రణతో మధుమేహానికి చెక్!



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : చిన్నారుల జీవితంలోని తొలి వెయ్యి రోజులు చక్కెరను నియంత్రించడం, ఇంకా చెప్పాలంటే మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి రెండేళ్లపాటు చక్కెర తీసుకోవడాన్ని తగ్గిస్తే పెద్దయ్యాక దీర్ఘకాలిక వ్యాధుల ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. 'సైన్స్' జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ప్రారంభ జీవితంలో చక్కెరను తీసుకోవడం తగ్గిస్తే టైప్-2 డయాబెటిస్ ముప్పును 35 శాతం, రక్తపోటును 20 శాతం తగ్గించవచ్చు. వీటి రాకను కూడా ఆలస్యం చేయవచ్చు. సౌత్ కాలిఫోర్నియా యూనివర్సిటీ నిర్వహించిన ఈ అధ్యయనం ప్రకారం చక్కెరను తగ్గించడం వల్ల పిల్లల్లో ఊబకాయం వచ్చే ప్రమాదం 30 శాతం తగ్గింది. రెండో ప్రపంచ యుద్ధం నుంచి కోలుకుంటున్న సమయంలో యూకేలో చక్కెర రేషన్ కారణంగా దాదాపు 60 వేల మంది ప్రభావితమయ్యారని పరిశోధకులు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) మార్గదర్శకాల ప్రకారం రెండేళ్లలోపు చిన్నారులు అదనపు చక్కెర తీసుకోకూడదు. పెద్దలు ఏడు స్పూన్లకు మించి చక్కెర తీసుకోకుండా లక్ష్యం పెట్టుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ 12 స్పూన్లకు మించి లేదా 50 గ్రాములకు మించి చక్కెర తీసుకోకూడదు.

## చైనాలో అద్దెకు ఫేక్ ఆఫీస్‌లు

### ఉద్యోగులుగా నటించేందుకు నిరుద్యోగులకు అవకాశం



బీజింగ్: చైనాలో నిరుద్యోగం రికార్డు స్థాయిలో పెరుగుతున్నది. మరోవైపు కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో నిరుద్యోగి అనే ముద్రను చెరిపేసుకోవడం కోసం యువత దారులు వెతుకుతున్నారు. ఈ పరిస్థితిని గమనించిన కొందరు ఓ కొత్త ఆలోచనతో ముందుకొచ్చారు. ఉద్యోగులుగా, యజమానులుగా నటించేందుకు ఆఫీస్ స్పేస్‌ను అద్దెకు ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఈ ఫేక్ ఆఫీస్‌లకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అద్దెను రోజుకు రూ.350గా నిర్ణయించారు. బాస్‌గా నటించాలంటే అదనపు సౌకర్యాలతో ఫేక్ ఆఫీస్‌లను రోజుకు సుమారు రూ.580 వరకు వసూలు చేస్తామని చెప్తున్నారు. తమ కుటుంబ సభ్యుల వద్ద తాము నిరుద్యోగులమని చెప్పుకోవడానికి ఇష్టపడని వారికి ఇది మంచి అవకాశమని అంటున్నారు.

## మధురా నగర్ లో ఎన్టీఆర్ వర్ధంతి



చొప్పదండి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధతి వేడుకలు కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురా నగర్ చౌరస్తాలో తెలుగు దేశం మండల అధ్యక్షులు.. మల్కాపురం రాజేశం గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘణంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం నందమూరి తారక రామారావు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అతని ఘణ చరిత్ర గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గంగాధర మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మల్కాపురం రాజేశం గౌడ్,జిల్లా నాయకులు వైద భూపతి,మధు, బాలు, శంకర్,,లచయ్య,నర్స య్య, పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోజూ పెసలను నానబెట్టి తింటే ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే పోషకాలు అన్నీ ఒకే ఆహార పదార్థంలో లభించవు. ఇందుకు గాను మనం వేర్వేరు ఆహారాలను రోజూ తినాలి. కానీ కొన్ని రకాల ఫుడ్స్‌లో మాత్రం పోషకాలు దాదాపుగా అన్నీ మనకు లభిస్తాయి. అవి చాలా తక్కువగా ఉంటాయి. అలాంటి వాటిల్లో పెసలు కూడా ఒకటి. పెసలలో అనేక పోషకాలు ఉంటాయి. మన శరీరానికి కావల్సిన పోషకాలు అన్నీ దాదాపుగా వీటిల్లో ఉంటాయి. అందువల్ల పెసలను రోజూ తినాలి. పెసలు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. వీటిని రోజూ నానబెట్టి తింటే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. రక్తం తయారవుతుంది..: పెసలను రోజూ ఒక కప్పు మోతాదులో నానబెట్టి తింటుండాలి. దీని వల్ల రక్తం బాగా తయారవుతుంది. రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా మహిళలకు పెసలు బాగా మేలు చేస్తాయి. వారికి నెలసరి సమయంలో లేదా డెలివరీ అయినప్పుడు రక్తం బాగా పోతుంది. కానీ పెసలను ఆహారంగా తీసుకుంటే కోల్పోయిన రక్తాన్ని మళ్లీ పొందవచ్చు. ఇక పెసలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మెటబాలిజంను పెంచుతుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వు కరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. బీపీ..: పెసలను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. షుగర్ అధికంగా ఉన్నవారు రోజూ పెసలను తింటుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. పెసలను తినడం వల్ల ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. శిశువు ఎదుగుదలకు సహాయ పడుతుంది. దీని వల్ల పుట్టబోయే పిల్లల్లో నాడీ సంబంధ లోపాలు రాకుండా చూసు కోవచ్చు. పెసలలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి కనుక వీటిని మనం రోజూ తింటే మనకు దాదాపుగా అన్ని పోషకాలు లభిస్తాయి. నాన్‌వెజ్ తినలేని వారు..: పెసలలో వృక్ష సంబంధమైన ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. నాన్‌వెజ్ తినలేని వారికి ఇవి అద్భుతమైన ఆహారం అని చెప్పవచ్చు. వీటిని తింటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. దీంతో కండరాల మరమ్మత్తు జరుగుతుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. పెసలలో అనేక రకాల బి విటమిన్లతోపాటు ఐరన్, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల వీటిని రోజూ ఉదయం తింటే మంచిది. దీంతో రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతా యి. ఎంత పనిచేసినా అలసిపోకుండా ఉంటారు. పెసలలో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ముఖ్యంగా అజీర్తి, గ్యాస్ ,మలబ ద్ధకం ఉండవు. పెసలలో ఫైటిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇలా పెసలను రోజూ నానబెట్టి తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.

## వాగుకు దాటేందుకు వెళ్లి యువకుడి దుర్మరణం

కొమురం భీం ఆసిఫాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : ఆసిఫాబాద్ జిల్లాలోని పోతురాజు ధర్మరాజు జాతర, దైవదర్శనానికి వచ్చిన ఓ యువకుడు వాగలో నీట మునిగి దుర్మరణం చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర లోని దేవాడ కు చెందిన కోట్నాక భీంరావు 30, గురువారం కెరమెరి మండల ఇంధాపూర్ గ్రామంలో జరిగిన పోతురాజు ధర్మరాజు జాతర వచ్చేవాడు, సాయంత్రం ఇంటికి తిరిగి వెళ్లేందుకు సమీపంలోని పెద్దవాగు దాటేందుకు ఈత కొట్టుకున్నా క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతైయ్యాడు, స్థానికులు గమనించి కాపాడే ప్రయత్నం చేశారు, కానీ చీకటి పడటం సాధ్యం కాదు, శనివారం గాజ ఈతగాళ్లు వాగులో ఐదు గంటల పాటు శ్రమించి భీంరావ్ మృతదేహాన్ని వెలికితీశారు, భీంరావ్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు,కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు,



మంథని, యదార్ధవాది ప్రతినిధి, జనవరి 18: నాల్గవ ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ దుద్దిళ్ల శ్రీపాదరావు మెమోరియల్ కప్ 2025ను పెద్దపెల్లిలోని సిరి ఫంక్షన్ హాల్ లో ఫిబ్రవరి 16వ తేదీ న నిర్వహిస్తున్నట్లు కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి, బ్లాక్ బెల్ట్ 6వ డ్యాన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ,కరాటే ఇన్స్ట్రక్టర్ ఎస్ రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. శనివారం మంథని పట్టణంలోని మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో4వ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ టోర్నమెంట్ పోస్టర్ ను శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు ఆవిష్కరించారు. ఈ కరాటే టోర్నమెంట్ కు నాలుగు రాష్ట్రాల నుండి 2 వేల మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు పూదరి శంకర్, సాదుల శ్రీకాంత్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

ఫ్యామిలికి చెందినవాడు. మహారాణా ప్రతాప్ హిందూ రాజ్‌పుత్ర కుటుంబంలో 1540 మే 9న జన్మించారు. అతను ఉదయ్ సింగ్ %××%, జైవంతా బాయి దంపతులకు జన్మించాడు. అతని తమ్ముళ్ళు శక్తి సింగ్, విక్రమ్ సింగ్, జగ్మల్ సింగ్. ప్రతాప్‌కు చాంద్ కన్వర్, మాన్ కన్వర్ ఇద్దరు సవతి సోదరీమణులు కూడా ఉన్నారు. అతను బిజోలియాకు చెందిన అజాబ్దే పున్వర్‌ను వివాహం చేసుకున్నాడు. 1572 లో ఉదయ్ సింగ్ మరణం తరువాత, రాణి ధీర్ బాయి తన కుమారుడు జగ్మల్ రాజు కావాలని కోరుకుంది. కాని రాజ దర్బారు లోని సీనియర్ సభికులు పెద్ద కొడుకైన ప్రతాప్‌నే తమ రాజుగా చేసుకోవటానికి ఇష్టపడ్డారు. వారి కోరికే నెగ్గింది. 1567-1568లో చిత్తోర్‌గఢ్ ముట్టడి తరువాత మేవార్ యొక్క సారవంతమైన తూర్పు బెల్టును మొఘలుల వశమైంది. అయితే, ఆరావళి ప్రాంతాంలో అడవులతో కూడిన కొండ రాజ్యం ఇప్పటికీ రాణా నియంత్రణ లోనే ఉంది. మొఘల్ చక్రవర్తి అక్బర్ మేవార్ ద్వారా గుజరాత్‌కు స్థిరమైన మార్గం ఒకటి ఉండాలని అనుకున్నాడుబీ 1572 లో ప్రతాప్ సింగ్ రాజు (రానా) ఐనప్పుడు, అక్బర్ ఈ ప్రాంతంలోని అనేక ఇతర రాజ్‌పుత్ర నాయకుల మాదిరిగానే రాణా కూడా తనకు సామంతుడుగా ఉండాలని కోరుతూ అనేక రాయబారాలు పంపించాడు. అక్బర్‌కు లొంగడానికి రాణా నిరాకరించడంతో, యుద్ధం అనివార్యమైంది. హల్దీఃఘాటీ యుద్ధం మహారాణా ప్రతాప్‌కు, మాన్ సింగ్ నేతృత్వం

ఒక ఇరుకైన కనుమ దారి. మహారాణా ప్రతాప్ సుమారు 3000 అశ్వికదళాలు, 400 మంది భిల్ విలుకాళ్ళను మోహరించాడు. మొఘలు సేనలకు అంబర్‌కు చెందిన మాన్ సింగ్ నాయకత్వం వహించాడు, అతని వెంట 5000-10,000 మంది సైనికులున్నారు. ఆరు గంటలకు పైగా జరిగిన భీకర యుద్ధం తరువాత, మహారాణా గాయపడ్డాడు. మొఘలు అతన్ని పట్టుకోలేకపోయారు. అతను కొండల్లోకి తప్పించుకోగలిగాడు. మహారాణా ప్రతాప్‌ను లేదా ఉదయపూర్‌లోని అతని దగ్గరి కుటుంబ సభ్యులను పట్టుకోలేక పోవడంతో, హల్దిఘాటి విజయం మొఘలులకు నిరర్థకమైంది. సామ్రాజ్యం దృష్టి వాయవ్య దిశగా మారిన వెంటనే, ప్రతాప్ ససైన్యంగా అజ్ఞాతం లోంచి వచ్చి పశ్చిమ ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. బెంగాల్, బీహార్లలో తిరుగుబాట్లు, మీర్జా హకీమ్ పంజాబ్లోకి చొచ్చుకు రావడం మొదలైన వాటి వల్ల 1579 తరువాత మేవార్ పై మొగలుల ఒత్తిడి సడలింది. 1582 లో మహారాణా ప్రతాప్, దావర్ వద్ద ఉన్న మొగలు స్థావరంపై దాడి చేసి ఆక్రమించాడు. ఇది మేవార్‌లోని మొత్తం 36 మొఘల్ సైనిక కేంద్రాల మూసివేతకు దారితీసింది. ఈ ఓటమి తరువాత, అక్బర్ మేవార్‌పై తన సైనిక చర్యలను ఆపాడు. దావర్ విజయం మహారాణా ప్రతాప్ కీర్తి కిరీటంలోఇక కలికి తురాయి. జేమ్స్ టాడ్ దీనిని "మారథాన్ ఆఫ్ మేవార్"గా అభివర్ణించాడు. 1585 లో, అక్బర్



లాహోర్కు వెళ్లి, తరువాతి పన్నెండు సంవత్సరాలు అక్కడే ఉండి, వాయవ్యం లోని పరిస్థితిని పర్యవేక్షించాడు. ఈ కాలంలో మేవార్‌పై పెద్ద మొఘల్ దండయాత్ర ఏదీ జరగలేదు. ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకొన్న ప్రతాప్, కుంభాల్‌గఢ్, ఉదయపూర్, గోగుండలతో సహా పశ్చిమ మేవార్‌ను స్వాధీనం చేసుకున్నాడు. ఈ కాలంలో, అతను ఆధునిక దుంగార్‌పూర్ సమీపంలో చావంద్ అనే కొత్త రాజధానిని కూడా నిర్మించాడు. ఒక కథనం ప్రకారం 1597 జనవరి 19 న చావంద్ వద్ద వేటకు వెళ్ళినపుడు ప్రమాదంలో గాయపడి రాణా ప్రతాప్ మరణించాడు. అప్పటికి అతడికి 56 సంవత్సరాల వయస్సు. అతని తరువాత అతని పెద్ద కుమారుడు మొదటి అమర్ సింగ్ రాజయ్యాడు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలు... పీఛే మూడ్

హైదరాబాద్, యదార్ధవాది ప్రతినిధి, జనవరి 18: తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత రాజకీయాల్లో మార్పు కనిపించింది. పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇలా చేరిన వారిని బీఆర్ఎస్ హైకమాండ్ కు అత్యంత సన్నిహితులైన వారు ఉన్నారు. అదే సమయంలో ఇంకా చాలా మంది చేరేందుకు సిద్ధంగా ఉన్నారని గతంలో కేసీఆర్ చేసినట్లుగా బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటారన్న ప్రచారం జరిగింది. కానీ ఫిరాయింపుల నెంబర్ పది మందితోనే ఆగిపోయింది. ఇప్పుడు చేరిన ఆ పదిమందిలోనూ కొంత మంది వెనక్కి వెళ్తునారన్న ప్రచారం ఊపందుకుందిదానం నాగేందర్ కాంగ్రెస్ కు మెల్లగా దూరమవుతున్నారని ఆయన మాటల్ని బట్టి రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి కిషన్ రెడ్డికి గట్టిపోటీ ఇచ్చారు. అయితే తనకు కాంగ్రెస్ సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని అనుకుంటున్నారు. అసలు పట్టించుకోవడంలేదన్న ఉద్దేశంతో మళ్లింది కొత్త కొత్త ప్రకటనలు ప్రారంభించారు. కేటీఆర్ ప్రకటనలను సమర్థిస్తూ మీడియాతో మాట్లాడుతున్నారు. ఫార్ములా ఈ రేసు వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందని.. అందుకే తాము నిధులు మంజూరు చేశామని కేటీఆర్ చెబుతున్నారు. ఇదే వాదనను దానం నాగేందర్ సమర్థించారు. పార్ములా ఈ వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందన్నారు. అదే సమయంలో హైడ్రా పై కూడా నాగేందర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.దీని వల్ల ప్రజలకు.. హైదరాబాద్‌కు చాలా నష్టం జరుగుతోందన్నారు. యూట్యూబ్ చానళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తూ ఆయన కొన్ని వ్యాఖ్యలు చేస్తున్నారు. అసెంబ్లీలో కేటీఆర్ పై బూతులు మాట్లాడిన వైనం, హెచ్చరించిన వైనం తప్పేనని.. ఆ విషయంలో తాను కేటీఆర్ ను వ్యక్తిగతంగా కలిసి క్షమాపణలు చెప్పానని అంటున్నారు. దానం నాగేందర్ తీరు చూస్తే.. ఏదో తేడాగా ఉందన్న అభిప్రాయానికి కాంగ్రెస్ నేతలు వస్తున్నారు. గద్వాల నుంచి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఓ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ తో మళ్లీ టచ్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికను కాంగ్రెస్ క్యాడర్ వ్యతిరేకించింది. పార్టీలో చేరిన తర్వాత కూడా ఎవరూ ఆయనను కలిసేందుకు రాలేదు. చివరికి ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన సరితా తిరుపతయ్య కూడా ఆయన కాంగ్రెస్ లో చేరేందుకు అంగీకరించలేదు. వీరెవరినీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సముదాయించలేదని.. కాంగ్రెస్ లో ఇమడలేని పరిస్థితులు కల్పిస్తున్నారని బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భావిస్తున్నారు. అప్పట్లోనే మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయనతో చర్చించి.. రాజకీయంగా హడావుడి నిర్ణయాలు తీసుకుని నష్టపోవద్దని నచ్చచెప్పారు. కారణం ఏదైనా పది మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు కాంగ్రెస్ లో చేరిపోయారు.ఇప్పుడు వారు అధికార పార్టీగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చినా నెరవేర్చకపోయినా.. అధికార పార్టీ ఎమ్మెల్యే అనే హోదా మాత్రం ఉంటుంది. ఈ కారణంగా ఎమ్మెల్యేలు వెనక్కి వెళ్లేందుకు పెద్దగా ఆసక్తి చూపించరని అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ తమ ఎమ్మెల్యేలు వెనక్కి వస్తున్నారని ప్రచారం చేసుకుంటున్నారు కానీ అది జరగదని అంటున్నారు.పైగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మరికొంత మంది ఎమ్మెల్యేలు త్వరలోనే వచ్చి కాంగ్రెస్ లో చేరుతారని అంటున్నారు.

# వేగంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ



హైదరాబాద్, యదార్ధవాది ప్రతినిధి, జనవరి 18 : తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ కొనసాగుతోంది. దాదాపు సర్వే పూర్తి కావొచ్చింది. గ్రామసభల ద్వారా అర్హుల జాబితాలను సిద్ధం చేస్తారు. అయితే ఈ జాబితాలకు జిల్లా ఇంఛార్జ్ మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంటుంది.తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. క్షేత్రస్థాయిలో ఉన్న సర్వేయర్లు వివరాలను సేకరిస్తున్నారు. దాదాపు సర్వే పూర్తి కావొచ్చింది. ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో ప్రతిదీ ఎంట్రీ చేస్తున్నారు. మరోవైపు లబ్ధిదారుల ఎంపిక దిశగా కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల చొప్పున మంజూరు చేయనున్నారు. రానున్న నాలుగేళ్లలో అర్హులందరికీ గృహాలను నిర్మించే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ప్రభుత్వం చెబుతోంది.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మొత్తం రూ. 5 లక్షలు ఇస్తారు. ఈ డబ్బులను నాలుగు దశల్లో విడతల వారీగా లబ్ధిదారుడి ఖాతాలో వేస్తారు. అయితే లక్షల సంఖ్యలో దరఖాస్తులు ఉండటంతో.. అసలైన అర్హులను గుర్తించటం ప్రభుత్వానికి సవాల్ గా మారిందనే చెప్పొచ్చు. సర్వేలో పథకానికి ఎంపికయ్యే అర్హతలు ఉన్న దరఖాస్తుదారుడిని గుర్తిస్తారు. గ్రామాల వారీగా పేర్లు ఖరారవుతాయి. వీరి వివరాలను ఇందిరమ్మ కమిటీలు పరిశీలించే అవకాశం ఉంది. అంతేకాకుండా? ఈ జాబితాను గ్రామసభ ముందుంచి? ఆమోదముద్ర వేస్తారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో గ్రామసభలు కీలకంగా పని చేయనున్నాయి. ఇంతటంతో కాకుండా? ఎంపికైన జాబితాను ఇంచార్జీ మంత్రికి అందించాల్సి ఉంటుంది. ఆపై ఇంఛార్జీ మంత్రి ఆమోదం కూడా తప్పనిసరి చేశారు. ఇదే విషయాన్ని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి కూడా వెల్లడించారు.ఈ జాబితాలకు ఇంఛార్జీ మంత్రి ఆమోదం తర్వాత.. ఈ లిస్టులు జిల్లా కలెక్టర్ వద్దకు చేరుతుంది. జిల్లా కలెక్టర్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాతే జాబితాలు విడుదలవుతాయి.వీరే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అవుతారు.ఇందిరమ్మ ఇళ్లపై ఫిర్యాదుల స్వీకరణకు ప్రభుత్వం ప్రత్యేక వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది.

# నత్తనడకన మానేరు రివర్ ఫ్రంట్ పనులు

కరీంనగర్, యదార్ధవాది ప్రతినిధి, జనవరి 18 : జిల్లాల పునఃర్విభజనతో చారిత్రక, పర్యాటక ప్రాధాన్యతను కోల్పోయిన కరీంనగర్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు గత ప్రభుత్వం మానేర్ రివర్ ప్రంట్ మంజూరు చేసింది. 470 కోట్లు మంజూరు చేసి మానేర్ తీరాన్ని మరో సబర్మతిలా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందించింది. మానేర్ వాగులో బోటింగ్, థీమ్ పార్క్, ఎల్ఎండీలో కేసీఆర్ ఐలాండ్ ఏర్పాటుకు సన్నాహాలు చేశారు. రివర్ ఫ్రంట్ పనులు చేపట్టి ఏడాది లో పూర్తి చేయాలని సంకల్పించారు. అంతలోనే ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడంతో మణిహారం అనుకున్న మానేర్ రివర్ ఫ్రంట్ పనులు మరుగునపడ్డాయి.మానేర్ నది ప్రధాన గేట్ల దిగువన దాదాపు 3 కి.మీ మేర నిర్మించే మానేర్ రివర్‌ంట్ ఫ్రంట్ పనుల ప్రగతిలో ఆరంభ శూనత్వమనేది స్పష్టంగా కనిపిస్తోంది. దాని నిర్మాణానికి రూ.470 కోట్లను వెచ్చించాలనుకున్నారు. నీటిపారుదల, పర్యాటక శాఖలు నిర్మాణ బాధ్యతలు చేపట్టాయి. ఇరువైపులా మట్టి, రాళ్లను నింపే పని మాత్రమే పూర్తయింది. మొదటి దశ పనుల్లో భాగంగా దాదాపు 74 శాతం పని పూర్తయినట్లు అధి కారులు చెబుతున్నారు. ఇందుకోసం రూ. 201 కోట్లు ఖర్చు చేశారు. ఈ ఏడాది మే నాటికి ఈ మొదటి దశ పనులు పూర్తికావాల్సి ఉండగా.. వచ్చే ఏడాది నాటికి కొలిక్కి వచ్చే వీలుంది.మానేర్ డ్యామ్ గేట్ల నుంచి చేగుర్తి వరకు ఐదు చెక్ డ్యామ్ లు నిర్మించి 12 ఫీట్ల వరకు నీటి నిల్వచేసి ఓటింగ్ ఏర్పాటు చేయాలని మానేర్ రివర్ ఫ్రంట్ లక్ష్యం. ఈ చెక్ డ్యామ్ లు ఆరు నెలల కిందటే పూర్తి చేయాలి. సకాలంలో పూర్తి చేయకపోవడంతో ఇనుప చువ్వలు ఉడిపోయాయి. పిల్లర్ల నిర్మాణాన్ని ఇంకా చేపట్టాల్సి ఉంది. మొత్తంగా 15 ఫిల్లర్లలో ఒకదాన్ని మాత్రం సిమెంట్ తో నిర్మించి వదిలేశారు. దీన్ని పూర్తి చేస్తేనే పర్యాటకుల ఆహ్లాదానికి అవకాశం ఉంటుంది. పైగా ఇరువైపులా నిర్మించిన మట్టి కట్టలో ఒకవైపు 32 బ్లాక్స్ పూర్తి కాగా, మరో వైపు ఇంకా సగం మట్టి, రాళ్లు నింపాల్సి ఉంది.ఇటీవల మళ్లీ మిగులు పనుల కోసం రూ.234 కోట్లు విడుదలయ్యాయి. వీటితో రెండో దశ పనులను చేపట్టబోతున్నారు. గతంలో నిర్మించకుండా వదిలేసిన మురుగు, వరదకాలువల కోసం రూ.60 కోట్లు వెచ్చించబోతున్నారు. మిగతా మొత్తాన్ని చెక్ డ్యామ్ నిర్మాణంతోపాటు మిగతా నింపాల్సిన మట్టి, రాళ్ల కోసం వెచ్చిస్తారు. మొదట్లో ఈ రివర్ ఫ్రంట్ పనుల అంచనా రూ. 410 కోట్లు అని ప్రారంభించగా.. తర్వాత ఈ వ్యయం విలువ రూ.470 కోట్లకు చేరింది. ఈ నిధులు పూర్తి స్థాయి పనులకు సరిపోవనేది స్పష్టమవుతోంది. ఫౌంటెయిన్ నిర్మాణంతోపాటు పర్యాటక శాఖ తరపున చేపట్టాల్సిన వాటికి కూడా నిధులు అవసరమవుతా యినగరంలో నుంచి వెలువడే మురుగంతా.. మానేరు రివర్‌ంట్ లోకే వెళుంది. రాంపూర్, అంబేద్కర్ మైదానం, శనివారం మార్కెట్ ప్రాంతాల నుంచి ఉన్న నాలాలన్నీ ఇందులో కలుస్తాయి. వాస్తవానికి ఇరువైపులా కట్టను నిర్మించడానికి ముందుగానేపాత వంతెన నుంచి తీగల వంతెన అవతలి వరకు మురుగు, వాన నీరు వెళ్లే కాలువ నిర్మించాలి. అలా చేయకుండానే మట్టి, రాతికట్టడాలను నిర్మించడంతో ఇబ్బంది నెలకొంది. మురుగును శుద్ధి చేయకుండానే మానేరులోకి వదిలితే పరివాహక ప్రాంత రైతులకు.. పర్యాటకులకు వాసన ముప్పు తప్పదు. కరీంనగర్, సదాశివపల్లి, అలుగునూర్ల నుంచి వెలువడే వ్యర్థాల విషయంలో అవసరమైన మార్పులు చేపట్టాలి.మానేర్ వాగుపై హౌజింగ్ బోర్డు కాలనీ నుంచి సదాశివ్ పల్లి వరకు అర కిలోమీటర్ పొడవునా 183 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మించారు. కొద్ది రోజులు వినోదం కార్యక్రమాలు నిర్వహించారు. అనతి కాలంలోనే కేబుల్ బ్రిడ్జిపై తార్ కొట్టుకుపోయింది. నాణ్యత లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. జిగేల్ మనిపించిన లైట్లు వెలగక చీకట్లు అలుముకున్నాయి. కేబుల్ దొంగలు ఎత్తుకెళ్లారు. రెండు కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం అయినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.దీనిపై కాంగ్రెస్ గతంలో ఆందోళనకు దిగి ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో విచారణ చేపట్టి కాంట్రాక్టర్ నుంచి రెండు కోట్ల వరకు రికవరీ చేసే పనిలో నిమగ్నమయింది. ప్రస్తుతం ఆర్ఎంపి పర్యవేక్షణలో తీగల వంతెన ఉండగా దాన్ని నగరపాలక సంస్థకు లేదా సుడాకు అప్పగించే సన్నాహాలు జరుగుతున్నాయిమరోవైపు మానేర్ తీరాన డంపింగ్ యార్డ్ పెద్ద సమస్యగా మారింది. డంపింగ్ యార్డ్ వేరే ప్రాంతానికి షిఫ్ట్ చేయాలని నిర్ణయించినా ఇప్పటికీ ఎక్కడ సరైన స్థలం దొరక్క అక్కడే డంపింగ్ యార్డ్ చెత్తను శుద్ధిచేసి వినియోగంలోకి తెచ్చేందుకు 16 కోట్ల 50 లక్షలు ఖర్చు చేశారు. అది ఇప్పుడు పాలకుల చిత్తశుద్ధిని వేలెత్తి చూపుతూ రావణా కాష్టంలా మండుతూ పొగతో స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. పొగతో శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నామని డంపింగ్ యార్డ్ ను వెంటనే వేరే ప్రాంతం తరలించాలని స్థానికులు కోరుతున్నారు. మానేర్ రివర్ ప్రంట్ లో భాగంగా తక్షణమే డంపింగ్ యార్డ్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.మానేర్ రివర్ ఫ్రంట్ పనుల జాప్యానికి గత పాలకులే కారణమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. నాణ్యతా లోపంతో పనులు చేపట్టి అవకతవకలకు పాల్పడడమే కారణం అంటున్నారు. విచారణ జరిపించి బాద్యుల నుంచి డబ్బులను రికవరీ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రణాళికబద్ధంగా మానేర్ రివర్ ఫ్రంట్ పనులను పూర్తి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతుందని నరేందర్ రెడ్డి చెబుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో డ్రైనేజీ కాలువలు తోపాటు నిలిచిపోయిన మానేరు నది ఇరువైపుల నిలిచిపోయిన మట్టి,రాతి కట్ట పనులను పూర్తి చేయిస్తామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్

పెద్దపల్లి, యదార్ధవాది ప్రతినిధి, జనవరి 18 : రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో స్థానిక గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, హెల్మెట్ ఉపయోగం పై అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడపడం వల్ల జరుగుతున్నాయన్నారు. వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని తెలిపారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. డ్రంకెన్‌డ్రైవ్, అతివేగం, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించుట హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటి సమయంలో రోడ్డు ప్రమాదం సంభవిస్తే అధిక ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని జాగ్రత్తలు పాటిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సహదేవ్ సింగ్, ప్రిన్సిపాల్ రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.





ఆధునిక మానవుడు అవనీతలంపై అవతరించిన నాటి నుండి కాలానికి ఎదురీదాలని ఎన్నెన్ని సాహసాలు చేస్తూ వచ్చాడో చెప్పలేము. ఎక్కడో తూర్పు ఆఫ్రికా నుంచి తెరలు తెరలుగా, గుంపులు గుంపులుగా మహా నదీనదాలు, సాగరాలు దాటుకుంటూ భూమండలం అంతా విస్తరించిన అతని తెగువనూ, పట్టుదలనూ తలచుకుంటే మనల్ని సంభ్రమాశ్చర్యాలే కాదు, ఉత్తేజోద్వేగాలూ చుట్టుముడతాయి. ఆధునిక మానవుడి ఊహకైనా అందని విషయమిది. చాలామందికి ఒప్పుకో బుద్ధెయ్యదు గానీ వాస్తవం వాస్తవమే! అక్షరాలా ఆఫ్రికా మనందరికీ పుట్టిల్లు!

మూడు లక్షల ఏళ్ల నుంచి మన హెూమోసేపియన్ల ప్రయాణం ఇలా ఎక్కడి నుంచి ఎక్కడెక్కడికో కొనసాగుతూనే వుంది. ఇప్పటికీ ఒక్క మన దేశం నుంచే 1.40 కోట్ల మంది విదేశాల్లో పని చేస్తున్నారంటే ఈ ఒరవడి ఎంత తీవ్రమైందో, సహజమైందో చెప్పనక్కరలేదు. గత పదేళ్లలో పద్దెనిమిది లక్షల మంది దేశ పౌరసత్వం వదులు కొన్నారంటే లోకం ఎటువైపు పయనిస్తోందో తెలుస్తూనే వుంది. మధ్యలో ఎన్ని అవాంతరాలో, వాటి నుంచి ఎన్ని అనుభవాలో? ఎన్ని సాహసాలో, వాటి వెంట ఎన్ని విజయాలో, విలయాలో? ఇవిగాక ఎన్ని ప్రాకృతిక విపత్తులో? సామాజిక విప్లవాలో? దీన్నంతా "చరిత్ర" అనుకుంటే ఇందు నుంచి ఏ ఒక్కరిని విడదీసి చూడలేము. గుంపులని, తెగలని, జాతులని, కులాలని, మతాలని, సంస్కృతులని, దేశాల్ని మనల్ని మనం ఎంత విడదీసుకున్నా లోతుల్లోకి పోతే మనమంతా కలిసే ఈ చరిత్రను నిర్మించుకున్నాం. మనలో ఒకరు భీరులూ లేరు, మరొకరు మహా వీరులూ లేరు. ఒకరు పరాజితులు, ఇంకొకరు విజేతలు కూడా లేరు. విస్తరణలో, వెతుకులాటలో తప్ప వీటిలో ఆక్రమణలూ లేవు అధిపత్యాలూ లేవు. ఏది మంచో ఏది చెడ్డో విడదీయలేము. ఏది పురోగమనమో, ఏది తిరోగమనమో చెప్పలేము. ఏది అభివృద్ధో, ఏది కాదో తీర్పునివ్వలేము. మనం ఉత్తేజాల నిర్వేదాల ఉయ్యాలలో ఈ చివరకు ఆ చివరకు ఊగుతుంటాం. "ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమ సమూహములు" అంటూ వేదనా గీతికలు పాడుతుంటాం. అయినా మనిషికి అంతర్గతంగా ఏ ప్రాణికి లేని అవసరాలున్నాయి. జ్ఞాన తృష్ణ వుంది. అన్వేషణా దాహం వుంది. వాటికి తోడుగా సాహసాలు, త్యాగాలు వున్నాయి. అన్నిటి కంటే మించి అత్యద్భుతమైన ఉమ్మడితనం వుంది. ఇచ్చి పుచ్చుకోవడాలున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవం విస్తరిస్తున్న కొద్దీ, మనిషి జోక్యానికి హద్దులు అంతరిస్తున్న కొద్దీ మానవుడిలో కాలాన్ని సవాలు చేయగలనన్న ధీమా పెరుగుతోంది. తన పయనంలో పరమాణు భాగం కూడా పూర్తికాలేదన్న స్పృహ అతనికి నిద్ర లేకుండా చేస్తోంది. ఈ క్రమంలో అతడు గతాన్ని మరింత తెలివితో, హేతుబద్ధంగా బేరీజు వేయగలడు. సంకుచిత, చాందస ధోరణులన్నిటిని క్రమంగా తిరస్కరించగలడు. శకలీకరణను తోసి రాజని సకలీకరణ వైపు నిగ్రహంతో పయనించగలడు. ప్రకృతితో తన బంధుత్వానికి కొత్త భాష్యం చెప్పుకొని 'ఆకులో ఆకుగా, పువ్వులో పువ్వుగా' మారగలడు. పరాయీకరణ నుంచి సర్వ స్వతంత్రుడిగా మేలుకోగలడు. ఒక మహెూన్నత మానవ ప్రపంచం వైపు నిశ్చయంగా అడుగులు వేయగలడు. అయినా కాలం ప్రవహిస్తూనే ఉంటుంది. అన్నిటిని కడుపులో నిర్మమకారంగా దాచుకుంటూనే వుంటుంది. కొత్త తరానికి పాఠాలు చెబుతూనే వుంటుంది.



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేసిన సేవలు మరువరానివని మాజీ టిడిపి నేత నల్లవెల్లి శంకర్ అన్నారు .శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వన్ వరల్డ్ వన్ పీపుల్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ గ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సేవకులు జ్యోతి ప్రజ్వలన పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకల అధ్యక్షత వహించగా జిల్లా బీసీ సంఘం నాయకులు నల్లవల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందా రెండు రూపాయల కిలో బియ్యం పట్వారి వ్యవస్థ రద్దు మండలాలు ఏర్పాటు చేయడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహాక కన్వీనర్ ఈదునూరి ఆదినారాయణ , సీనియర్ నాయకులు కంటిపూడి రామకృష్ణ కీర్తి సత్తయ్య మట్ట శంకర్ చత్రపతి శివాజీ వ్యవస్థాపకులు జంగపల్లి శ్రీనివాస్, ఆటో యూనియన్ అధ్యక్షులు మట్ట నరసయ్య, మాజీ విద్యా కమిటీ అధ్యక్షులు తాటి పెల్లి శ్రీనివాస్, చిప్పకుర్తి కనకయ్య, మాజీ వార్డు నెంబర్ చిప్పకుర్తి లింగయ్య, శివలింగం, మొదలగువారు పాల్గొన్నారు .

# అఫ్జల్‌గంజ్ కాల్పుల ఘటనలో నిందితుడి గుర్తింపు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : హైదరాబాద్‌లో కాల్పులకు తెగబడ్డ నిందితుడిని మనీశ్‌గా గుర్తించారు. ఇతడు బీహార్ రాష్ట్రానికి చెందిన వాడుగా పోలీసులు తెలిపారు. మనీష్‌తో బీహార్ రాష్ట్రానికి చెందిన మరో నిందితుడు జతకట్టాడు. వారం రోజుల క్రితం నిందితుల చోరీలు మొదలు పెట్టారు. ఛత్తీస్‌గడ్‌లో వారం రోజుల క్రితం ఏటీఎం సిబ్బందిని బెదిరించి రూ. 70 లక్షల రూపాయలు మనీష్ అండ్ కో కాజేశారు. అనంతరం గురువారం (జనవరి 16) బీదర్‌లో ఏటీఎం సెక్యూరిటీ గార్డ్‌ను హత్య చేసి రూ.93 లక్షలు మనీశ్ ఎత్తుకెళ్లాడు. బీదర్ నుంచి హైదరాబాద్ వచ్చిన మనీశ్.. అఫ్జల్‌గంజ్‌లో కాల్పులు జరిపాడు. ఇప్పటికే మనీశ్‌పై బీహార్ ప్రభుత్వం రివార్డు ప్రకటించింది. గతంలోనూ మనీష్‌పై మర్డర్, దోపిడి కేసులు ఉన్నాయి. గతంలో కేసులు నమోదైనప్పుడు మనీష్ బార్డర్ దాటి నేపాల్ పారిపోయాడు. కేసుల తీవ్రత తగ్గాక ఇండియాకు వచ్చి మళ్లీ దోపిడీలకు పాల్పడుతున్నాడు మనీశ్. మనీశ్‌ను పట్టుకునేందుకు నాలుగు రాష్ట్రాల పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. తెలంగాణ, బీహార్, కర్ణాటక, చత్తీస్‌గడ్‌లో మనీశ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. హైదరాబాద్ అఫ్జల్‌గంజ్ కాల్పుల ఘటనలో పోలీసులు పురోగతి సాధించారు. అఫ్జల్‌గంజ్ నుంచి ఆటోలో సికింద్రాబాద్ వెళ్లిన నిందితులు అక్కడ బట్టలు, బ్యాగులు కొనుగోలు చేశారు. తిరుమలగిరి వద్ద ఓ నిర్మానుశ్య ప్రదేశంలో బట్టలు, బ్యాగులు మార్చుకున్నారు. తిరుమలగిరిలో బ్యాగులను నిందితులు వదిలేశారు. ట్రాలీ బ్యాగ్‌ను అక్కడే వదిలేసి పారిపోయారు. సుచిత్ర వైపు నిందితులు పరారైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ట్రాలీబ్యాగులను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. దాదాపు పది బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఖచ్చితంగా కేసును చేధిస్తామని పోలీసులు చెబుతున్నారు.

# హైదరాబాద్ లో బీదర్ గ్యాంగ్...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : హైదరాబాద్ నడిబొడ్డున పోలీసులపై కాల్పులు జరిపి తప్పించుకున్న బీదర్ గ్యాంగ్ కోసం వేట కొనసాగుతోంది. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపడుతున్నారు. కాల్పులు జరిపిన నిందితులు బోర్డర్ దాటిపోకుండా కట్టడి చర్యలు చేపట్టారు. ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని చెక్ చేస్తున్నారు.బీదర్ పోలీసులపై బీదర్‌కు చెందిన నిందితులు కాల్పులు జరిపారు. బస్‌లో కాల్పులు జరపడంతో సంచలనంగా మారింది. ఇది వేరే రాష్ట్రానికి చందిన వారు అయినప్పటికి హైదరాబాద్‌లో జరగడంతో తెలంగాణ పోలీసులకు ఈ కేసు ప్రతిష్టాత్మకంగా మారిపోయింది. అందుకే బీదర్ పోలీసుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్న పోలీసులు వారి ఇచ్చిన క్లూస్ ఆధారంగా విచారణ చేపట్టారు. కర్ణాటకలోని బీదర్‌లో ఏటీఎం వాహనంపై కొందరు దుండగులు అటాక్ చేసి నగదు మాయం చేశారు. 93 లక్షలతో ఉడాయించారు. వాళ్ల ఫోన్‌లు ట్రాప్ చేసిన పోలీసులు వారంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు గుర్తించారు. అందుకే వారిని పట్టుకునేందుకు బీదర్ పోలీసులు హైదరాబాద్ వచ్చారు. అఫ్జల్ గంజ్‌లోని ఓ ట్రైవెల్స్ ఆఫీస్ వద్ద పోలీసులను చూసిన దుండగులు కాల్పులు జరిపాడు. బీదర్‌లోని శివాజీ చౌక్ మధ్యాహ్నం దోపిడీ జరిగింది. ఓ ఏటిఎంలో నగదు నింపేందుకు డబ్బులు తీసుకొస్తున్న సిబ్బందిపై ఇదే ముఠా కాల్పులు జరిపి డబ్బులు ఎత్తుకెళ్లింది. అక్కడ ఓ బైక్‌పై పారిపోయారు. ఈ కాల్పుల్లో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. మరో వ్యక్తి కూడా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. అలా బీదర్‌లో చోరీకి పాల్పడిన దుండగులు బైక్‌పై హైదరాబాద్ వచ్చారు. వారి కదలికలను సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా తెలుసుకున్న పోలీసులు వారంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు తేల్చారు. తీరా వాళ్లు వచ్చి గాలింపు చర్యలు చేపడుతుంటే వారిపైనే కాల్పులు జరిపి రెండు రాష్ట్రాల పోలీసులకకు మోస్ట్ వాటెండ్‌గా మారిపోయారు. ఇదే విషయాన్ని బీదర్ పోలీసుల నుంచి స్టేట్మెంట్ తీసుకున్న హైదరాబాద్ పోలీసులు అణువణువూ గాలిస్తున్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి మాట్లాడుతూ నిందితుల కోసం ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నాలుగు బృందాలు ఫామ్ చేసినట్టు వెల్లడించారు. అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని గాలిస్తున్నామని అన్నారు.ఆయుధాలు అక్రమంగా అమ్మే వ్యక్తిని పట్టుకొని 24 గంటలు గడవక ముందే ఇలా కాల్పులు జరగడం పోలీసులు హై అలర్ట్ అయ్యారు. బుధవారం నేరేడ్‌మెట్ రాచకొండ కమిషనరేట్ పోలీసులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన హరేకృష్ణ యాదవ్ అనే పాతికేళ్ల కుర్రాడిని అరెస్టు చేశారు. రాంపూర్ బోహాలో ఉండే ఈ వ్యక్తి ఆరేళ్ల క్రితం హైదరాబాద్ వచ్చాడు. ఇక్కడ సంపాదన ఖర్చులకు సరిపోవడం లేదని మళ్లీ ఊరెళ్లిపోయాడు. అక్కడే ఆయుధాలు విక్రయించే గ్యాంగ్‌తో చేతులు కలిపాడు. షాపూర్ గ్రామానికి చెందిన సంపత్‌యాదవ్ వద్ద రూ.20వేలకు .32ఎం.ఎం, ఒక తపంచా, 10 బుల్లెట్లు కొన్నాడు. వాటిని అమ్మి సొమ్ము చేసుకోవాలనుకున్నాడు. విషయాన్ని గ్రహించిన పోలీసులు అరెస్టు చేశారు. ఇది జరిగిన 24 గంటల్లోనే కాల్పులు పోలీసులను పరుగులు పెట్టించాయి.

# మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం

### మెప్మా సభ్యులతో ప్రత్యేక డ్రైవ్

### ప్రతి మహిళకు వ్యక్తిగత రుణాలకు అవకాశం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : రాష్ట్రంలోని ప్రతి పేదింటి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు పేదవర్గాలకు చెందినవారైతే చాలు. తెల్లకార్డు తప్పనిసరిగా ఉండి తీరాలి. దీంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఈ పథకానికి అర్హులైఉండి కూడా డ్రాక్రా గ్రూపుల్లో లేమని సిటీలు, పట్టణాల్లోని మహిళలు చింతించాల్సిన అవసరం లేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వమే తగిన ఏర్పాట్లు చేసింది. కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందడానికి,స్వయంసహాయక సంఘాల ఏర్పాటుకు మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ - సహకరిస్తుంది.అర్హ్హురాలైన ప్రతి మహిళలకూసభ్యత్వం కల్పించిపథక ప్రయో జనాలు అందేలా చూస్తుంది. కొత్తగా డ్వాక్రా సంఘాల్లో చేరాలని ఆశించే మహిళలు ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. మెప్మా ప్రతినిధులే మీ ఇంటికి వచ్చి ఆ అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌ని ప్రారంభించింది ప్రభుత్వం. జనవరి చివరి వరకూ చేపట్టే ఈ డ్రైవ్‌లో భాగంగా మెప్మా ఉద్యోగులు, సిబ్బందీ ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహిస్తారు. డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళల వివరాలు సేకరించి నెలాఖరు కంతా ఆ డేటా మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆసక్తి ఉండి అర్హులైతే చాలు. మెప్మా సభ్యులే వారిని స్వయం సహాయక సంఘాల్లో చేర్చుతారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెప్మానే అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించి రుణాలు ఇప్పిస్తుంది. గడువులోగా పని చేయాలని తెలంగాణ ప్రభుత్వం రూల్ పెట్టడంతో వీలైనంత త్వరగా ఈ పని పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తోంది మెప్మా. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా.. కొత్తగా డ్వాక్రా గ్రూపులో సభ్యత్వం పొందిన ప్రతి మహిళకు రూ.3.50 లక్షల వ్యక్తిగత రుణం ఇస్తారు. గరిష్ఠ రుణ పరిమితి రూ.15లక్షల వరకూ ఉంటుంది. మెప్మా స్వయం సహాయక సంఘాలకు లభించే అన్ని ప్రయోజనాలూ వీరికి లభిస్తాయి. ఈ పథకం పొందినవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల బీమా పరిహారం దక్కుతుంది. సాధారణ మరణం అయితే రూ.2 లక్షల బీమా పరిహారం ఇస్తారు. తెల్లరేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. మెప్మా ద్వారా డ్వాక్రా సంఘాల్లో చేరి ఉండాలి. ఇందిరా మహిళాశక్తి పథకం కింద రుణం తీసుకునే మహిళ.. ఏదైనా వ్యాపారం మొదలుపెట్టవచ్చు. పెద్ద వ్యాపారం చెయ్యాలనే ఆలోచన ఉన్నవారు మెప్మా ఉద్యోగుల సహా యంతో భారీ మొత్తంలో రుణాలు పొందవచ్చు. మరిన్ని వివరాలకు మెప్మా టోల్ ఫ్రీ నంబర్ 040 1234 1234కి కాల్ చేయవచ్చు.

# ముున్సిపలిటీలో తొమ్మిది గ్రామాల విలీనం




నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : నర్సంపేట మున్సిపాలిటీని విస్తరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది గ్రామాలను విలీనం చేస్తూ శుక్రవారం గెజిట్ విడుదల చేసింది. నర్సంపేట పట్టణ సమీపంలోని మదన్నపేట, నాగుర్లపల్లి,మహేశ్వరం, ముగ్ధంపురం, రాజపల్లి, ముతతోజిపేట, రాజుపేట, రాములునాయక్ తండా, పర్శనాయక్ తండాలను విలీనం చేశారు. నర్సంపేటలో ప్రస్తుతం 44 వేల జనాభా ఉండగా విలీన తొమ్మిది గ్రామాలు కలుపుకొని 60 వేల జనాభా దాటానుందని అధికారులు తెలిపారు. గతంలో గ్రేడ్ 3లో ఉన్నటువంటి మున్సిపాలిటీ గ్రేడ్ 2కు అప్ గ్రేడ్ అయ్యే అవకాశం ఉందని దీనితో కేంద్ర ప్రభుత్వ నుంచి అదనపు నిధులు వచ్చేవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. విలీన గ్రామాల్లో ఇప్పటి వరకు ఉన్నటువంటి సెర్ప్ కింద పనిచేసిన మహిళ సంఘాలు మెప్మా కిందికి రానున్నాయి.

# 20లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

### జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి



జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి శివారు, భూపాలపల్లి మండలం సుభాష్ కాలనిలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. తనిఖీ లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చేస్తున్న ఈ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరు మిస్ కావొద్దని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియను ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ వివరాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు . క్షేత్రస్థాయి విచారణ ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణకు సన్నద్ధం కావాలని అన్నారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో క్షేత్రస్థాయిలో విచారణ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులకు అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో జాభితాను చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, గణపురం, భూపాలపల్లి తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





మౌఢ్యం నిండిన మనుషులతో నిండిపోయిన సమాజంలో భిన్న జాతులు మనుగడ సాగించలేవు. నిత్యం ఆధిక్య జాతి, నిమ్న జాతిని అణిచివేయాలని, నాశనం చేయాలని తలపోస్తూ ఉంటుంది. ప్రస్తు తం తాలిబన్ల రాజ్యంలో అదే జరుగుతోంది. అక్కడ మహిళలకు నిలువ నీడ లేదు. రానురాను వారి ఉనికి ప్రశ్నార్థకమైపోతోంది. ఈ సమాజం విభిన్న జాతులు, మతాల సమ్మేళనం. అందులో స్త్రీ, పురుషులు సమాన హక్కులతో ఎదగాలి. గౌరవింపబడాలి. కానీ మతం పేరుతో మూరత్వం పెరిగిపోయిన ఛాందస వాదులు స్త్రీలను సమాన జాతిగా పరిగణించరు. ఆచారం పేరుతో ఆమెపై ఆంక్షలు విధిస్తారు. విద్య, ఉపాధి నుండి ఆమెని దూరం చేస్తారు. ఈ పోకడలు సమాజంలో ఎంతటి విషమ పరిస్థితులు తీసుకొస్తున్నాయో ఆఫ్ఘన్ దేశాన్ని చూస్తే అర్థమౌతుంది. తాలిబన్లు హస్తగతమైన ఆఫ్ఘన్‌లో ఇప్పుడు మహిళలు చదువుకునే హక్కు లేదు. ఉద్యోగం చేసుకునే అర్హత లేదు. మహిళలపై తాలిబన్లు గంపగుత్తుగా విధిస్తున్న నియమ నిబంధనల్లో తాజాగా వైద్య సిబ్బంది విధుల నుండి ఆమెని దూరం చేసారు. **ఇక ఆమె ఆస్పత్రికి వెళ్లలేదు..:** 25 ఏళ్ల సారా ఇద్దరు బిడ్డల తల్లి. ఆఫ్ఘన్ మారుమూల జిల్లా బమ్యాన్‌లో ఉంటోంది. తను రక్తహీనతతో బాధపడుతోంది. చికిత్స కోసం తరచూ స్థానిక స్వచ్ఛంద సంస్థ నిర్వహించే కమ్యూనిటి హెల్త్ సెంటర్‌కి వెళుతుంది. అక్కడ మిడ్‌వైఫ్ నజీబా ఆమెని సంరక్షిస్తుంది. అవసరమైన వైద్యం అందిస్తుంది. ఈ సేవకు గాను సంస్థ నుండి నజీబాకి ఆదాయం లభిస్తుంది. ఆ సొమ్మే ఆమె కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరు. కానీ ఇప్పుడు తాజాగా తాలిబన్లు విధించిన ఆంక్షలతో నజీబా విధులకు హాజరు కాలేదు. మరోపక్క అక్కడ మహిళా వైద్యురాలు లేనందున సారా చికిత్సకు రాదు. ఈ నిబంధన ఇద్దరు మహిళల ఆరోగ్యం, ఆదాయంపై పెద్ద ప్రభావాన్ని తీసుకొచ్చింది. ఇలాంటి మహిళలు తాలిబన్లో ఇప్పుడు ఎక్కడ చూసినా కనిపిస్తారు. **భవిష్యత్తు లేక..:** తాజా ఆంక్ష ప్రకారం 'వైద్య విద్య అభ్యసిస్తున్న మహిళలు, జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో మిడ్‌వైఫ్ కోర్సులు అభ్యసిస్తున్న మహిళలను ఇకనుండి శిక్షణ తీసుకోకూడదని తాలిబన్లు హుకుం జారీచేశారు. ఈ ఆంక్ష జారీ చేశారని తెలియగానే అఫ్రీన్ కాళ్ల కింద భూమి కంపించినట్లు వణికి పోయింది. గతేడాది డిసెంబరులోనే ఆమె మిడ్‌వైఫ్ కోర్సును పూర్తి చేసింది. ఉపాధి కోసం ఎదురు చూస్తోంది. 'నేను ఉద్యోగం చేసి కుటుంబానికి సాయంగా ఉండాలని అనుకున్నాను. ఇప్పుడు నా పరిస్థితి తలకిందులైంది. ఏం చేయాలో అర్థం కావడం లేదు. తాలిబన్లు వచ్చిన దగ్గర నుండి మహిళలు తమ హక్కుల నుండి దూరమౌతూనే ఉన్నారు' అని ఆమె వాపోతోంది. **ఆ నొప్పి నుండి ఎలా బయటపడాలి..:** 'ఉన్నత విద్య, వైద్య విద్య నుండి మహిళలను దూరం పెడితే మేం ఎలా జీవించాలి? ఎలా బతకాలి? ఆరోగ్యం, ప్రసూతి సేవల నుండి దూరవైతే భవిష్యత్తులో మా పరిస్థితి ఏంటి? ఆఫ్ఘన్‌లో పుట్టబోయే బిడ్డలను ఎవరు రక్షిస్తారు? ప్రసవ వేదన నుండి మమ్మల్ని మేం ఎలా కాపాడుకోవాలి? ఇక నుండి మాకు బతికే హక్కు లేదా?' అని నీళ్లు నిండిన కళ్లతో అఫ్రీన్ ప్రశ్నిస్తోంది. ఈ ఆవేదన అక్కడ ఎందరో మహిళలది.

పిల్లలు ఎక్కువగా ఉంటారు. కాబట్టి ఈ సేవల్లో మహిళా సిబ్బంది ప్రమేయం చాలా ముఖ్యం. ఇప్పుడు జారీ చేసిన ఈ డిక్రీ ఆరోగ్య వ్యవస్థను పెను ప్రమాదంలో పడేస్తుం'దని ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలు భయపడుతున్నారు. నర్సింగ్ విద్య అభ్యసిస్తున్న మరో విద్యార్థి తన అనుభవాన్ని ఇలా చెబుతోంది. 'నిషేధం విధించి నప్పుడు ఎందరో మహిళలు వీధుల్లోకి వచ్చి నిరసనలు చేశారు. 'లక్ష్యంలేనిది', 'నిరాశ్రయమైనది' అన్న నినాదాలు రాసిన ప్లకార్డులు పట్టుకుని నల్ల బురఖాలు ధరించిన యువతులు గొంతెత్తి అరిచార'ని ఆ యువతి గుర్తుచేసుకుంది. డిసెంబరు 29న జారీచేసిన ఈ డిక్రీ అమలైతే భవిష్యత్తులో సమాజం నుండి మహిళలను పూర్తిగా తుడిచిపెట్టడమే అవుతుందని అక్కడి మహిళలు భయపడుతున్నారు. సమాజం నుండి, ప్రజా ప్రపంచం నుండే కాక, ఒకరి నుండి ఒకరు దూర మయ్యేలా తాలిబన్ల ఆంక్షలు అమలౌతున్నాయి. **మతధర్మం పేరుతో దారుణాలు..:** ఆఫ్ఘన్-బ్రిటీష్ కార్యకర్త షబ్నమ్ నజిమి డిసెంబరు 13న వెల్లడించిన వాస్తవాలు ఒకసారి చూద్దాం. 'ఆఫ్ఘన్‌లో బాలికలు విద్య నుండి దూరమై ఇప్పటికి 1182 రోజులు. విశ్వవిద్యాలయాల నుండి దూరమై 724 రోజులు. ప్రతి రోజూ ఒక తరం మహిళలు, బాలికలు వారి హక్కులను కోల్పోతూనే ఉన్నారు. 'ధర్మాన్ని రక్షించాలి.. దుర్గుణాలను నివారించాలి' అని తాలిబన్లు తెచ్చిన చట్టం, మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను భగం చేసింది. వాళ్ల నైతికతను ప్రశ్నిస్తోంది. ఈ చట్టం తెచ్చినప్పటి నుండి, వాళ్లు ధరించే దుస్తులపైనే కాదు, వాళ్లు 'ఎవరితో మాట్లాడాలి, ఎవరిని చూడాలి' అనే విషయాలపై కూడా ఆంక్షలు వచ్చాయి. ఇంటి వంటగదికి ఉన్న కిటికీల నిర్మాణాలను తొలగించాలన్న మూర?పు ఆంక్షలు అక్కడ అమలౌతున్నాయి. స్వచ్ఛంధ సంస్థల్లో మహిళలు పనిచేయడంపై నిషేధం విధించినప్పటి నుండి సాయం అందక ఎందరో మహిళలు ఆకలితో అల్లాడిపోతున్నారు. ఇది వారికి మరణ శిక్షతో సమానం'. ఆఫ్ఘన్ తాలిబన్ల వశం అయినప్పటి నుండి ఇప్పటివరకు మహిళలు, బాలికలపై 70 శాసనాలు, ఆదేశాలు, డిక్రీలు అమలుచేశారు. ఇవి వారి ప్రాథమిక హక్కులన్నింటినీ తొలగించాయి. ఇదే పరిస్థితి కొనసాగితే అక్కడ ఆమె మాయమై పోతుంది. పూర్తిగా నాశనమైపోతుంది.

# గోదావరి జిల్లాలు అంటే అతిమర్యాద..

రాజమండ్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : గోదావరి జిల్లాలు అంటే మర్యాదలకు పెట్టింది పేరు. అందులోనూ సంక్రాంతి అల్లుడికి వారు చేసే మర్యాదల గురించి తెలుగు రాష్ట్రాల్లో గొప్పగా చెప్పుకుంటారు. అయితే ఇప్పుడు ఆ సంప్రదాయం శృతి మించుతున్న ఆనవాళ్లు క్లియర్ గా కనిపిస్తున్నాయి. అంతేకాదు ఈ " అతి " మర్యాదల ట్రెండ్ తెలంగాణకు సైతం పాకుతున్నాయి తెలంగాణ అమ్మాయిని చేసుకున్న కాకినాడ అబ్బాయి పండక్కి హైదరాబాద్ వచ్చాడని అత్తింటి వారు 130 రకాల వంటకాలతో భోజనాలు వడ్డించిన వైనం సోషల్ మీడియాలో వైరల్ అయింది. సాధారణంగా ఇలాంటి సంఘటనలు గోదావరి జిల్లాల్లో చూస్తాం. కానీ ఇప్పుడు ఆ ట్రెండ్ తెలంగాణ కూడా పాకింది. సంగారెడ్డి లోనూ ఇలాంటి సంఘటనే చోటుచేసుకుంది. రానున్న రోజుల్లో ఇది మరింతగా పెరిగే ఛాన్స్ లేకపోలేదు యానాం కు చెందిన ఒక వ్యాపారి తన అల్లుడికి 465 రకాల వంటకాలతో భోజనాలు వడ్డించిన సంఘటన కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అన్ని టీవీ ఛానళ్లు, పేపర్లు దీని గురించి రాశాయి. దీన్ని చూసి ఆ కోవలో మరి కొంతమంది రెడీ అవుతున్నారు. అల్లుడికి ఇలాంటి మర్యాదలు చేయడం తప్పా అంటే కొంచెం లోతుగా మాట్లాడుకుంటే కొన్ని విషయాలు తెలిసే ఛాన్స్ ఉంది. నిజానికి ఈ ట్రెండ్ ఒక అయిదారేళ్ళ క్రితం మొదలైంది. సోషల్ మీడియా, యూ ట్యూబ్ ఛానెళ్లు ఊపు అందుకుంటున్న టైంలో యానాం, ధవళేశ్వరం ప్రాంతాల్లో కొత్తఅల్లుడి కి జరిగిన మర్యాదలపై ఎక్కువ ప్రచారం జరిగింది. అక్కడి నుంచి మొదలై ప్రతి ఏడూ ఇది ఒక ట్రెండ్ లా మారింది. ఒకళ్ళని చూసి మరొకళ్ళు వందల వెరైటీలతో అల్లుడికి భోజనాలు వడ్డించడం, ఊరేగింపులు జరిపించడం ఆనవాయితీ అయిపోయింది. దీనివల్ల మార్కెట్లోకి డబ్బు పంపిణీ జరుగడం అనేది ఒక పాజిటివ్ అంశం కావచ్చు. పిండివంటల రూపంలో, స్వీట్ షాపులకు, మేళ తాళాలకు డబ్బు డైరెక్ట్ గా పంపిణీ అవ్వడం వాళ్లకు ఉపయోగపడుతోంది. కానీ ఈ మర్యాదలు చేస్తున్న వారి ఆర్థిక స్థితి ఏంటి అనేది కూడా ముఖ్యం. సంపన్న అత్తమామలు చేసే ఈ అతి మర్యాదల ట్రెండ్ ఇప్పుడు ఎగువ మధ్య తరగతి, మధ్యతరగతి వర్గాలకు కూడా పాకుతోంది. దీనికోసం అప్పులు చేసి మరి అల్లుడి మర్యాదల కోసం, సొసైటీలో ఫాల్స్ ప్రెస్టేజ్ కోసం ఖర్చు పెడుతున్న వాళ్ళు ఎక్కువవుతున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతాం, ఊళ్ళో గొప్పగా చెప్పుకుంటారనే భ్రమలో అప్పుల పాలు అవుతున్న అత్త మామలు లేకపోలేదు. ఇప్పుడు నెమ్మదిగా తెలంగాణకు కూడా ఈ వైఖరి వెళ్ళిపోయింది. రానున్న రోజుల్లో అక్కడ మరింతగా పెరిగే ఛాన్స్ ఉందని పరిస్థితులు గమనిస్తున్న వాళ్ళు అంటున్నారు. అల్లుడు మంచోడు అయితే సరే.. లేకుంటే అతని గొంతెమ్మ కోరికలకు ఇబ్బందులు పడే మధ్యతరగతి అత్తా మామల కథలు చాలానే విన్నాం. ప్రస్తుతానికి సరదాగే ఉన్న ఈ "అతి " మర్యాదల ట్రెండ్ పై మిడిల్ క్లాస్ సరైన దృష్టి పెట్టకపోతే ఇదొక బ్యాడ్ ట్రెడిషనల్ గా మారిపోయే ప్రమాదం లేకపోలేదు. అల్లుడి తో సరదాగా గడిపామా లేదా, అమ్మాయి అల్లుడు ఎంత సంతోషంగా ఉన్నారు అనే దానిపై పెట్టాల్సిన దృష్టి ఈ "అతి " మర్యాదలపై పెట్టడం అంత సరికాదనే మాటలు కూడా వినిపిస్తున్నాయి ఈమధ్య. కాబట్టి మిడిల్ క్లాస్ "అత్తామామలూ ".. జరభద్రం. 8 అడుగుల విస్తరాకులో భోజనం గోదారోళ్లంటే ఏటకారం తర్వాత గుర్తొచ్చేది ఆతిథ్యం. ఏకంగా ఎనిమిది అడుగుల ఒకే విస్తరాకులో సకుటుంబ సపరివారమంతా భోజనం చేశారు. అల్లుళ్ళు, కూతుర్లు, కుమారులు, కోడళ్లు ,మనవళ్ళకి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. గోదారోళ్లు మామూలోళ్లుకాదు. ప్రత్యేకత వారిసొంతం. ఏకంగా ఎనిమిది అడుగుల ఒకే విస్తరాకులో సకుటుంబ సపరివారమంతా భోజనం చేశారు. గోదారోళ్లంటే ఆప్యాయతలు, పలకరింపులు మనకు గుర్తుకొస్తాయి. అంతేకాదు గోదారోళ్లు భోజనం పెట్టి చంపేస్తారని నానుడి ఉంది. మామూలుగానే భారీ స్థాయిలో భోజనాలు పెడతారు. మరి సంక్రాంతి లాంటి పండుగ సమయంలో అయితే, ఇంకా వెనకడుగు వేయరుఅందులో భాగంగానే ఈ సంక్రాంతి పండుగకు కూడా కొత్త అల్లుళ్లకు 400 నుంచి 600 వరకు వెరైటీలతో విందులు ఏర్పాటు చేసి కొన్ని కుటుంబాలు వార్తాల్లోకి ఎక్కారు. మరోవైపు ఒకే భారీ విస్తరాకులో కుటుంబం మొత్తం భోజనం చేసి ప్రత్యేకంగా నిలిచారు. ఎనిమిది అడుగుల ఒకే విస్తరాకులో సకుటుంబ సపరివార సంక్రాంతి పండుగ సందర్భంగా భోజనం చేశారు. సంక్రాంతి పండుగకు ఆంధ్రప్రదేశ్‌కు పెట్టింది పేరు. అందులోనూ గోదావరి జిల్లాల్లో మరింత ప్రత్యేకంగా జరుపుకుంటారు. పందెం కోళ్లు ఒకవైపు, గుండాటలు, పేకాటలు వంటి జూద క్రీడలు మరోవైపు జోరుగా జరుగుతుంటాయి. అదంతా ఒక ఎత్తయితే సంక్రాంతికి మర్యాదలు చేయడంలో ఒక్కొక్కరు ఒక్కో ప్రత్యేకత చాటుతారు. అదే విధంగా కాకినాడ జిల్లా పిఠాపురానికి చెందిన సియాదుల సోమేశ్వరరావు, సీతారత్నం ఇంట్లో ఎక్కడెక్కడో ఉద్యోగ, వ్యాపారాలలో స్థిరపడి సంక్రాంతి పండగకి ఇంటికి వచ్చిన అల్లుళ్ళు, కూతుర్లు, కుమారులు, కోడళ్ళు ,మనవళ్ళకి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఎనిమిది అడుగుల విస్తరాకులో అన్ని రకాల నాన్ వెజ్ వంటకాలతో వినూత్నంగా ఇంట్లోనే వండి భోజనం ఏర్పాటు చేశారు. ముందుగా అల్లుళ్లకు వడ్డించి ఎనిమిది అడుగుల ఏకరీతి విస్తరాకుపై కుటుంబమంతా కలిసి భోజనం చేశారు. అల్లుళ్ళు, కూతుళ్లు, కొడుకులు, కోడళ్ళు, మనవళ్లు ఒకే ఆకుపై ఒకరికొకరు తినిపించుకుంటూ ఆప్యాయతల మధ్య చక్కటి విందు ఆరగించారు. రసాయనాల రంగులతో రెడీమేడ్ ప్లేట్లు వాడుతున్న ఈ కాలంలో అతిపెద్ద విస్తరాకులో వడ్డించి తమ ప్రత్యేకతను చాటారు. సంక్రాంతి అంటే అందరూ కలవడం, సరదాగా గడపడం అని చాటి చెప్పారు.

# ఆర్టీసీకి కాసుల వర్షం

వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : వరంగల్ ఆర్టీసీకి సంక్రాంతి పండుగ కాసుల వర్షాన్ని కురిపించింది. సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో దాదాపు వారం రోజుల పాటు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించగా.. గతంతో పోలిస్తే ఈసారి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరింది. వరంగల్ రీజియన్ పరిధిలో హనుమకొండ, వరంగల్1, వరంగల్ 2, పరకాల, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్, నర్సంపేట, తొర్రూరు .. ఇలా మొత్తం 9 డిపోలు ఉండగా.. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను ఆదేశాల మేరకు పండుగ నేపథ్యంలో మొత్తంగా 927 బస్సులు 26.61 లక్షల కిలోమీటర్ల మేర నడిపించగా.. వారం రోజుల సమయంలో మొత్తంగా 26.42 లక్షల మంది ప్రయాణించారు. అందులో రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించగా.. ఓవరాల్ గా 16.30 లక్షల మంది మహిళలు ఆర్టీసీ సేవలను వినియోగించుకున్నారు. ఇదిలా ఉంటే వరంగల్ రీజియన్ కు సాధారణ రోజుల్లో ప్రతి రోజు రూ.2 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా.. కేవలం ఈ ఏడు రోజుల్లో రూ.16.47 కోట్ల ఆదాయం రావడం గమనార్హం. ఇందులో మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణించిన 16.30 లక్షల మంది నుంచి రూ.7.6 కోట్ల ఆదాయం రాగా.. టికెట్ ఛార్జీలు చెల్లించి ప్రయాణించిన 10.12 లక్షల మంది నుంచి రూ.8.86 కోట్ల లాభం వచ్చింది. వరంగల్ రీజియన్ పరిధిలోని తొమ్మిది డిపోల్లో అత్యధికంగా వరంగల్ ? 2 డిపో నుంచే ఆదాయం సమకూరింది. వరంగల్ 2 డిపో నుంచి బస్సులు 4.82 లక్షల కిలోమీటర్లు బస్సు సర్వీసులు నడవగా రూ.2.86 కోట్ల ఆదాయం వచ్చింది. వరంగల్ 1 డిపో నుంచి బస్సులు 3.72 లక్షల కిలో మీటర్లు నడవగా రూ.2.26 కోట్ల లాభం వచ్చింది. హనుమకొండ డిపో నుంచి 1.98 కోట్లు, జనగామ డిపో నుంచి 1.90 కోట్లు, తొర్రూరు నుంచి 1.84 కోట్లు, భూపాలపల్లి డిపో నుంచి రూ.1.64 కోట్లు, నర్సంపేట డిపో నుంచి రూ.1.63 కోట్లు, పరకాల డిపో నుంచి రూ.1.21 కోట్లు, మహబూబాబాద్ డిపో నుంచి 1.13 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. ఇదిలాఉంటే హనుమకొండ డిపో పరిధిలో నడిచిన బస్సుల్లో అత్యధికంగా 4.36 లక్షల మంది ప్రయాణం చేయగా.. అత్యల్పంగా తొర్రూరు డిపో నుంచి 2.43 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను




వినియోగించుకున్నారు. కాగా సమష్టి కృషి తోనే ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు నడిపించామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. రద్దీ రూట్లపై ఎక్కువ ఫోకస్ పెట్టి బస్సులు తిప్పినట్లు పేర్కొంటున్నారు. కాగా ఆర్టీసీకి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరడంతో ఆఫీసర్లు హర్షం [illegible]ం చేస్తున్నారు.

రామగుండం ఆర్జి -3 కార్యాలయంలో జీఎం నరేంద్ర సుధాకరరావు, ఎస్వో టు జీఎం, జి రఘుపతి, చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ నూతన సంవత్సరంలో కార్మికులకు అందరికీ లాభాలు చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, కేంద్ర కమిటీ సభ్యుడు ఇరుగురాల శ్రీనివాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్, శ్రీరాంపూర్ ఏరియా కమిటీ సభ్యుడు డేగల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షడప్పులు..వెయ్యిగొంతుల సభకు తరలిరావాలి

**- మాదిగ నేతలు పల్లె సదానందం, మల్లారపు అరుణ్**




పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : మాదిగ ఉపకులాల వర్గీకరణ కోసం 30యేళ్ళుగా అలు పెరుగని పోరాటం చేస్తున్న మందక్రిష్ణ మాదిగపై చేసిన మాటలు సుమోటాగా తీసుకొని మాల నాయకులపై కేసులు నమోదు చేయాలని పలు పార్టీలకు చెందిన మాదిగ నేతలు మామిడిపల్లి బాపయ్య, పల్లె సదానందం, మలారపు అరుణ్ డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మాదిగ ఉపకులాల వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్ల అమలు అధికారాలను ఆయా రాష్ట్రాలకు సుప్రీం కోర్టు అప్పగించిందని, అయినప్పటికీ ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఆ దిశలో అడుగులు వేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. మాదిగలు ఓట్లు వేయకపోతే తండ్రి, కొడుకు, బాబాయి గెలిచేవాడా అని ప్రశ్నించారు. మందక్రిష్ణ చేస్తున్న న్యాయపోరాటాన్ని రాష్ట్రంలోని అన్ని బిసి, ఇతర సంఘాలు మద్దతుగా నిలిచాయని, వర్గీకరణను అడ్డుకుంటే మాలలు ఒంటరి వారవుతారని, సమాజం నుండి వెలివేయబడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంద కృష్ణ ప్రాణాలకు తమ ప్రాణాలను పణంగా పెట్టి కాపాడుకుంటామని స్పష్టం చేశారు. ఈనెల 21న పెద్దపల్లికి మందక్రిష్ణ మాదిగ రానున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలలోని మాదిగ నేతలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు వడకాపురం ఆనంద్, కుక్క వంశీ, కట్కూరి సందీప్, బండ కరుణాకర్, చిలుముల కుమార్, సిందే శివసాయి, బొంకురి సాగర్, చిప్పకుర్తి సతీష్, కీసరి రాజేష్, తదితులు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడు కలిసికట్టుగా అధిక ఉత్పత్తి సాధించాలి



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18 : సింగరేణి సంస్థలో పనిచేసే ప్రతి కార్మికుడు కలిసికట్టుగా పని చేసి అధిక ఉత్పత్తి సాధించాలని ఆర్జీ టు జి ఎం బండి వెంకటయ్య అన్నారు. శనివారం రామగుండం రెండవ డివిజన్లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆర్జీ టు జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య చేతుల మీదుగా ఆవిష్కరించబడినది . కార్మికులు ఐక్యతతో పని చేయాలని సింగరేణి మనుగడకు పాటుపడాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు హాజరైనారు ఇట్టి కార్యక్రమం అర్జీ టు ఉపాధ్యాయులు బొక్కల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏ ఎస్ ఓసంతోష్ కుమార్ డీజీఎం పర్సనల్ మరియు అధికార ప్రతినిధి అనిల్ కుమార్ డీజీఎం సివిల్ ధనంజయ సివిల్ ఇంజనీర్ రాజుగారు అసోసియేషన్ సెంట్రల్ కమిటీ నాయకుడు ఇరుగూరాల శ్రీనివాస్ ఆర్ జి 3 ఉపాధ్యక్షులు బత్తుల శంకర్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు డేగల ప్రవీణ్ మరియు అసోసియేషన్ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

యదార్థవాది తెలుగు దినపత్రిక



# నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్



నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని సీనియర్ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. తెలుగునాట నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని వెల్లడించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో సోదరుడు రామకృష్ణతో కలిసి బాలకృష్ణ నిరవాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ అని, జాతికి మార్గదర్శకమన్నారు. అలాంటి మహనీయులకు మరణం ఎప్పటికీ ఉండదని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని రామకృష్ణ చెప్పారు. తొమ్మిది నెలల్లోనే తెలుగు ప్రజలు ఆయనను ముఖ్యమంత్రిని చేశారని వెల్లడించారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చారని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది.. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త.. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో.. "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మానసీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని.. తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. ఆ యుగపురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# సినిమా



## క్షమించండి సార్

### సైఫ్ అలీఖాన్‌కు క్షమాపణలు చెప్పిన నటి ఊర్వశీ రౌతేలా



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కి క్షమాపణలు తెలిపింది నటి ఊర్వశీ రౌతేలా. నేను మీ గురించి ఇలా మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. సైఫ్ అలీఖాన్ మీద దుండగులు దాడి జరిపిన విషయం తెలిసిందే. గత గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పోందుతున్నాడు సైఫ్. అయితే సైఫ్ ఘటనపై బాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు స్పందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. అయితే ఈ విషయంపై నటి ఊర్వశీ రౌతేలా మీడియాతో స్పందిస్తూ.. సైఫ్‌పై దాడి దురదృష్టకరం. నేను ప్రస్తుతం డాకు మహారాజ్ సక్సెస్ మూడ్‌లో ఉన్నాను. ఇప్పటివరకు రూ.105కోట్లు వసూళ్లు సాధించింది. ఈ సినిమా సక్సెస్ అయినందుకు మా అమ్మ నాకు డైమండ్ రింగ్ గిఫ్ట్‌గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ గిఫ్ట్‌గా ఇచ్చాడు. అయితే వీటిని ధరించాలంటే ఎవరైన దాడి చేస్తారేమో అని ఇప్పుడు భయమేస్తుంది. అంటూ చెప్పుకోచ్చింది. అయితే రింగ్ ఇచ్చిందంటూ మీడియాకి చూపించడం.. అలాగే ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. సైఫ్ అలీఖాన్ చావు బతుకుల మధ్య ఉంటే నువ్వు ఏం మాట్లాడుతున్నావు అంటూ ఊర్వశీపై నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. దీంతో తాజాగా ఈ విషయంపై ఊర్వశీ సైఫ్‌కు క్షమాపణలు తెలిపింది. సైఫ్ సర్ ఈ సందేశం మీకు అందుతుందని ఆశిస్తున్న. మీ గురించి మాట్లాడే క్రమంలో నేను ప్రవర్తించిన తీరుపై నాకు సిగ్గుగా ఉంది. ఈ విషయంలో మీకు క్షమాపణలు తెలుపుతున్నా. ఇంటర్వ్యూ ఇచ్చే టైంలో మీపై జరిగిన దాడి ఎంత సీరియస్ అనేది నాకు పూర్తిగా తెలియదు. నేను ఒక సినిమా సక్సెస్‌లో మూడ్‌లో ఉండి.. ఆ సినిమాకి వచ్చిన గిఫ్ట్‌ల గురించి మాట్లాడాను ఈ విషయంలో సిగ్గుపడుతున్నా అంటూ ఉర్వశీ రాసుకోచ్చింది.

## థమన్ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి



బాలకృష్ణ డాకు మహారాజ్ సక్సెస్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్ తెలుగు సినిమా గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయ్యాడు. విజయం అనేది ఎంత డబ్బు పెట్టిన దొరకదు. అది వచ్చినప్పుడు ఇచ్చే ఎనర్జీ వేరు. మనం లైఫ్‌లో చాలా ముందుకు పోవడానికి సక్సెస్ చాలా ఉపయోగపడుతుంది. సక్సెస్ లేకపోతే నేను ఫిలిం నగర్‌కి కూడా వెళ్లేవాడిని కాదు. అయితే ఒక సక్సెస్ వచ్చిందని చెప్పడానికి కూడా ఇప్పుడు నిర్మాతలకు చెప్పబుద్ధి కావడం లేదు. అలా చేబితే అతడిపై నెగిటివ్‌గా ట్రోల్ చేయడం.. నెగిటివ్‌గా ట్రెండ్ చేయడం జరుగుతుంది. మీరు చేసే నెగిటివ్ ట్రోల్స్ చేయడం వలన నిర్మాతల జీవితాలు ఎఫెక్ట్ పడుతున్నాయి. నేను ఎందుకు చెబుతున్నాను అంటే ఈరోజు ప్రపంచం మొత్తం తెలుగు సినిమాను చాలా గర్వంగా చూస్తుంది. తెలుగు సినిమా ఇప్పుడు ఒక వెలుగు వెలుగుతుంది. ఇప్పుడు ఏ సినిమా ఇండస్ట్రీకి వెళ్లిన తెలుగులో ఒక సినిమా చేయాలి అని అడుగుతున్నారు. మనమే మన సినిమాని చంపేసుకుంటుంటే ఏం బ్రతుకు బ్రతుకుతున్నాం అనేది అర్థం కావాట్లేదు. విపరీతమైన ట్రోల్స్ వలన బాధగా ఉంది. ఒక సక్సెన్‌ని నిజంగా చెప్పుకోలేకపోతున్నాం. ఇది ఎంత దురదృష్టకరం. మీరు పర్సనల్‌గా కొట్టుకొండి కానీ సినిమాను చంపేయకండి. నేను అదే వేడుకుంటున్నాను అంటూ థమన్ చెప్పుకోచ్చాడు. అయితే ఈ వ్యాఖ్యలపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. డియర్ థమన్ నిన్న నువ్వు మాట్లాడిన మాటలు హృదయాల్ని తాకేలా ఉన్నాయి. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతూ వుండే నీలో ఇంత ఆవేదన వుండడం నాకు ఒకింత ఆశ్చర్యంగా కూడా అనిపించింది. కానీ మనసు ఎంత కలత చెందితే నువ్వింతగా స్పందించావో అని అనిపించింది. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామజిక సమస్య అయినా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం ఆ వ్యక్తుల మీద ఎలా వుంటుందని ఆలోచించాలి. మనం పాజిటివ్ గా వుంటే ఆ ఎనర్జీ మన జీవితాలని కూడా అంతే పాజిటివ్ గా ముందుకు నడిపిస్తుంది. గాడ్ బ్లెస్ యూ థమన్ అంటూ చిరు రాసుకోచ్చాడు.

## సైఫ్ దాడి నిందితుడికి మాఫియాకు సంబంధం లేదు





బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన దుండగుడు ఇంకా పరారీలో ఉన్నాడు. అతని కోసం ముంబై పోలీసు శాఖకు చెందిన 30 బృందాలు ఇంకా గాలిస్తున్నాయి. సైఫ్‌పై దాడితో అండర్‌వరల్డ్‌కు లింకు లేదని ఆ రాష్ట్ర మంత్రి పేర్కొన్నారు. అటాకర్ ఎటువంటి క్రిమినల్ గ్యాంగ్‌కు పనిచేయడం లేదన్నారు. అసలు ఎవరి ఇంట్లోకి ఎంటర్ అయ్యాడన్న విషయంలో కూడా ఆ వ్యక్తికి క్లారిటీ ఉండకపోవచ్చు అని పోలీసులు తెలిపారు. సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తరహాలో ఉన్న ఓ కార్పెంటర్‌ను అదుపులో తీసుకున్నారు పోలీసులు. బాంద్రా పోలీసు స్టేషన్లో అతన్ని విచారించిన తర్వాత రిలీజ్ చేశారు. ఖాన్‌పై జరిగిన అటాక్‌తో అతనికి సంబంధం లేదన్నాడు. ఈ కేసులో ఇప్పటి వరకు ఎవర్నీ అరెస్టు చేయలేదన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి ఫోటో సీసీటీవీ పూటేజ్‌కు చిక్కింది. సైఫ్ అలీఖాన్ ఉండే సద్గురు శరన్ అపార్ట్‌మెంట్‌లోకి ఆ రోజు తెల్లవారుజామున 2.30 నిమిషాలకు ఓ వ్యక్తి ముఖానికి ఎరుపు రంగు స్కార్ఫ్ పెట్టుకుని మెట్ల మార్గంలో బిల్డింగ్ ఎక్కినట్లు పోలీసులు చెప్పారు. దొంగతనం చేయాలన్న ఉద్దేశంతోనే ఆ వ్యక్తి సైఫ్ ఇంట్లోకి ప్రవేశించినట్లు మహారాష్ట్ర మంత్రి యోగేశ్ కదమ్ తెలిపారు. కత్తి దాడితో అండర్‌వరల్డ్ లింక్ లేదన్నాడు. ప్రస్తుతం సైఫ్ లీలావతి ఆస్పత్రిలో కోలుకుంటున్నాడు. మరో రెండుమూడు రోజుల్లో అతన్ని డిశ్చార్జ్ చేయనున్నారు.

## ఒంటరిగా వస్తా.. కలిసి మాట్లాడుకుందాం



మంచు ఫ్యామిలీలో గత కొన్ని రోజులుగా ఆస్తుల విషయంలో గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి సమయంలోనూ మరోసారి కుటుంబ వివాదాలు బయటపడ్డాయి. అయితే ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఇదిలావుంటే నిన్నటి నుంచి మంచు విష్ణు, మంచు మనోజ్‌లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పరస్పర విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఇప్పటికే విష్ణు, మనోజ్‌లు సింహం, కుక్క రిఫరెన్స్‌లు వాడగా.. ఇవి ట్విట్టర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. అయితే తాజాగా మంచు మనోజ్ పెట్టిన కూర్చొని మాట్లాడుకుందాం అనే పోస్ట్ ఒకటి ప్రస్తుతం వైరల్‌గా మారింది. నువ్వు చాలా క్యూట్. మనం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నాన్న, ఇంట్లోని మహిళలు, ఉద్యోగులు మిగిలిన వాళ్లను పక్కనపెట్టి మనమే చర్చించుకుందాం. ఏం అంటావు.? ఈ మీటింగ్‌కి నేను ఒంటరిగానే వస్తాను అని మాటిస్తున్న. నీకు నచ్చిన వాళ్లను నువ్వు తీసుకురావచ్చు. లేదా మనం మంచి హెల్తీ డిబేట్ పెట్టుకుందాం. నీ కరెంట్‌తీగ అంటూ మనోజ్ రాసుకోచ్చాడు. అయితే ఈ పోస్ట్‌కి ఎవరిని ట్యాగ్ చేయలేదు మనోజ్. కానీ ఇది విష్ణుని ఉద్దేశించి మాత్రమే మనోజ్ పెట్టినట్లు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కాగా దీనిపై విష్ణు ఏం అంటాడో చూడాలి.

## సీనియర్ ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ నివాళులు అర్పించారు. శనివారం ఉదయం అన్న కల్యాణ్ రామ్‌తో కలిసి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ ఘాట్‌కు చేరుకున్న ఎన్టీఆర్.. తాత సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వారి అభిమానులు ఎన్టీఆర్ ఘాట్‌కు తరలివచ్చారు. కాగా, ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ పార్వతి కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయనకు నివాళులర్పించారు. ఇక, సీనియర్ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించానున్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.